ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 17, అక్టోబర్ 2026 16 పేజీలు



**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** మండలంలోని తిరుమలకుంట, కావడిగుండ్ల, పార్కలగండి, అచ్యుతాపురం గ్రామాల పరిధిలో విద్యుత్ సమస్యని తీర్చేందుకు కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం జరిగిన విషయం తెలిసిందే. వీటి మంజూరు వెనుక ఓ మాజీమంత్రి విశేష కృషి ఉన్నది. పైన పేర్కొన్న వినియోగదారులు చాలా ఏళ్ళుగా లోఓల్టేజ్ లేదా తరచూ పవర్‌కట్ అవస్థలతో అల్లాడిపోయారు. అందువల్ల దశాబ్దాల కాలంగా ఇక్కడ అవసరమైన విద్యుత్ సబ్‌స్టేషన్ల డిమాండ్ ని మనం గమనిస్తున్నాం. ఎలాగైతేనేం చివరికి సాధించుకున్నప్పటికీ.,సర్కిల్లోని ఓ కీలక అధికారి డబ్బు కాంక్ష కారణంగా "చార్జ్" చేయడానికి చాలా రోజులు పడుతున్నది. అంటే సబ్‌స్టేషన్ కి సప్లయ్ ఇస్తారు గానీ.,అక్కడి నుంచి డిస్ట్రిబ్యూషన్ వెళ్ళదు. ఐడియల్‌గా ఉండి పోతుంది. దీనికి కారణమేమిటని ఆరాతీయగా., సదరు ఆఫీసర్‌కు కాంట్రాక్టర్ నుంచి ముడుపులు అందితే తప్ప.,పని సంపూర్ణం కాదని అందువల్లనే ఈ స్టేషన్ల పరిస్థితి నత్తనడకన సాగుతున్నదనే ఆరోపణలు బయటికి వచ్చాయి.

# విద్యుత్ శాఖలో..
# అవినీతి రాజ్యం!?

అంతే కాదు దీంతోపాటే సర్కిల్లోని ప్రతీ ఎలక్ట్రిసిటీ లావాదేవీలోనూ ఆయన దూరి వ్యవస్థని భ్రష్టు పట్టిస్తున్నారనే ఫిర్యాదులు ఎవరో వినియోగదారుల నుంచి మాత్రం కాదు సుమా..ఓ మాజీ మంత్రి నేరుగా ఈయన గారి నిర్వాకాన్ని సాక్షాత్తూ "సిఎండి" కి ఫిర్యాదు చేశారు. పైన ఉదహరించిన సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తిచేసుకున్నా ఆరుమాసాల పాటు వాటిని చార్జ్ చేయకుండా ఈ అవినీతి తిమింగలం అడ్డుకున్నదని.,కాంట్రాక్టర్‌నుంచి పర్సంటేజ్ రానందుకే ఇలా పెండింగ్‌లో పెట్టి.,ఆ పని పూర్తయ్యాక ఓపెన్ చేశారని ఆ మాజీ మంత్రి స్వయంగా ఆరోపిస్తూ ఫిర్యాదు చేయడం గమనార్హం. ఈ విషయాన్ని ఆయనే ప్రభాతవార్తకు చెప్పారు. గుండాల మంజూరీల్లోనూ ఈయన వేధింపులు హద్దులు దాటాయని.,





ఓ కీలక అధికారి

మితిమీరిన వసూళ్ళు

ప్రతీ పనిలో

అమ్యామ్యాలట

కాంట్రాక్టర్ల నుంచి భారీ

పర్సంటేజీలు

అతని ధనదాహానికి

సిబ్బందే నలుగుతున్నారా

కొత్త సబ్‌స్టేషన్ల చార్జ్

ఆలస్యానికి ఇదే

కారణమంటున్నారు

మాజీ మంత్రి ఫిర్యాదుతో

కదులుతున్న పునాదులు

2వ పేజీలో...



16 లో..

# ఖమ్మం బడులకు..
# మహర్దశ

యూనివర్సిటీకి కొత్త దిశ

ప్రభుత్వ పాఠశాలల్లో నూతన భవనాలు, మరమ్మతులకు రూ.10.12 కోట్లు ఇవ్వండి

ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి త్వరగా రెగ్యులర్ వీసీని నియమించాలి

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణాకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి

**ఖమ్మం అక్టోబరు 16, ప్రభాత వార్త:**
ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడం, విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం సచివాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణాతో మంత్రి సమావేశమయ్యారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో నూతన భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.10.12 కోట్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే కొత్తగూడెంలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి రెగ్యులర్ ఉపకులపతిని (వీసీ) త్వరితగతిన నియమించడంతో పాటు,



సీఎస్‌లో...

# అప్రమత్తతే ప్రధానం

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లాలో నెలకొన్న ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా, చిరు ధాన్యాలు, పప్పుధాన్యాలు, తదితర ఆరుతడి పంటల సాగు వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని త్రాగునీరు, పశువుల అవసరాలకు వినియోగించాల్సి ఉన్నందున యాసంగిలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల నుంచి సాగునీటి విడుదల ఉండదని స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిపి సునీల్ దత్,

నీరు, విద్యుత్ పొదుపుగా వాడాలి

యాసంగిలో వరి సాగు చేయవద్దు..

ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

# సత్తుపల్లి జేవిఆర్ఓసి త్రీ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించండి

కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డికి వివరించిన మంత్రి తుమ్మల

కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి రూ.100 కోట్లు కోరిన మంత్రి

మంత్రి కిషన్‌రెడ్డి సానుకూల స్పందన.. కోల్ ఇండియా ఎండీకి అప్పటికప్పుడే ఫోన్

**సత్తుపల్లి అక్టోబరు 16 ప్రభాతవార్త**
సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జెవిఆర్ఓసి, కిష్టారం ఉపరితల

సీఎస్‌లో...



## విద్యుత్‌శాఖలో అవినీతి రాజ్యం !?

### మొదటి పేజీ తరువాయి..

అక్కడి ప్రజలు తీవ్ర విద్యుత్ సమస్యతో తల్లడిల్లుతున్నారని., మోటార్లు కాలిపోతూ మధ్యతరగతి రైతాంగం నష్టపోతున్నా లక్షల రూపాయల లంచాలకు మరిగిన ఆ అధికారి పెద్దఎత్తున వర్సంటేజ్ ఆశిస్తూ లోడ్ వేయకుండా బాధిస్తున్నారని ఆ మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. లైన్ల కింద చెట్లుకొట్టే వర్క్ మొదలుకుని విద్యుత్ శాఖలోని అత్యున్నత కాంట్రాక్ట్ దాకా ప్రతీదాన్నీ అడ్డుకుంటున్నారని., తనకు అనుకూలంగా ఉంటేనే తప్ప టెండర్లు వేయనీయకుండా దందాయిజం చేస్తున్నారని., చివరికి తను ఆశించినది చేతికి అందితేనే తప్ప కరుణించరని., దీనివల్ల అత్యవసర పనులన్నీ ఆగిపోతున్నాయని ఆయన ఆరోపించారు. అనేక సెంట్రల్ టెండర్లను అస్మతీయులైన సబ్‌కాంట్రాక్టర్ లకు తెగనమ్ముకోవడం మూలంగా వర్క్ క్వాలిటీ పూర్తిగా పడిపోతున్నదన్నారు. వర్కార్డర్లకు కూడా లంచాలు మరిగిన ఇలాంటి వారిని ఉపేక్షించకూడదని తీవ్రంగా స్పందించారు. ఆయన్ను కాదని ఎవరైనా ముందుకు వెళితే బిల్లులు కానీయకుండా చక్రం అడ్డుపెట్టి హింసిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. గుండాల ఉదంతంమీద విజిలెన్స్ విచారణ జరిపించాలని తాను సిఎండి ని కోరినట్లు చెప్పారు. హైద్రాబాద్ దొంగ విద్యుత్ కనెక్షన్లలో రూ.40కోట్లకు పైగా జరిగిన కుంభకోణంపై సాగిన విజిలెన్స్ విచారణని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. టెక్నికల్ శాంక్షన్లు ఇవ్వాక సప్లయ్ విషయంలో తీవ్ర జాప్యం ప్రజలకు చేటు తెస్తున్నదని., అదేమంటే ఇతర సిబ్బంది మీద తోసేసి పబ్బం గడుపుకుంటారని వివరించారు. ఏజన్సీలోని గిరిజనుల ప్రయోజనాలకోసం మంజూరైన ఈ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి అదనపు నిధులు విడుదల అవుతాయని., వాటిని కొల్లగొట్టేందుకు పెద్దఎత్తున లాబీయింగ్ ఇలాంటి వారిద్వారా సాగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్‌లింకింగ్ వ్యవస్థ పటిష్టానికి తగిన సిబ్బంది మాత్రం లేరని., ఈ సమస్యలని పరిష్కరించాల్సిన ఉన్నతాధికారి ఈ విధంగా నీతిమాలిన పనులకు దిగితే ఇంతపెద్ద వ్యవస్థ ఎలా పనిచేస్తుందని ప్రశ్నించారు. ఈయన ఆగడాలకు ఇదే డిపార్ట్‌మెంట్‌లోని ఇతర అధికారులు సయితం నొచ్చుకుంటున్నారన్నారు. అందువల్ల తక్షణం సర్కిల్లోని ప్రతీ వర్క్‌లకు సంబంధించి ఆన్‌గోయింగ్ అలానే కొత్త మంజూరీలు., పర్చేజ్ లావాదేవీలు అన్నింటిమీదా సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అసలే ఎల్‌నినోతో సమాజం ఉక్కిరిబిక్కిరి అవుతుంటే ఇలాంటి అవినీతి అధికారులు పీడించుకుతినడం పరిస్థితిని మరింత దిగజారుస్తుందన్నారు.

**ముఖ్యమంత్రి ఆదేశాలు అమలు చేయాలి**

రాష్ట్రంలోని విద్యుత్ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఈమధ్యన తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. ఉద్యోగం ఊడుతుందని కూడా హెచ్చరించారు. విద్యుత్ రంగాన్ని గాలికొదిలేసి కనీస సమీక్షలు కూడా నిర్వహించలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన మాటకైనా విలువుంచి అవినీతి ఆరోపణలపై సంబంధిత యంత్రాంగం స్పందిస్తే మంచిది. ఆ ఆరోపణల్లోని వాస్తవాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉన్నది.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక





**ప్రకృతి ఆరాధనకు నిదర్శనం ఈ పండుగ.. భావితరాలకు సంప్రదాయాలను అందించాలి: ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఐక్యంగా జరుపుకోవాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకత అని పేర్కొన్నారు. మహిళలంతా ఒకచోట చేరి ఆటపాటలతో జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రేమానురాగాలకు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, కార్పొరేషన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారంలో మహిళా ప్రజాప్రతినిధులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, డిప్యూటీ మేయర్ లలిత, కమిషనర్ సుజాత, మహిళా కార్పొరేటర్లు మునిగడప పద్మ, గద్దం శాంతిప్రియ, సుజాత, లక్ష్మి, కీర్తి, శ్యామల, ధనలక్ష్మి, సునీత, హిమశ్రీ, పదాల ఆకాంక్ష, మెప్మా సభ్యులు, కార్పొరేషన్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ సన్నిధిలో కాంగ్రెస్ నేతల సేవాభావం

**పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: రామవరం 18వ డివిజన్ పరిధిలోని పంజాబ్‌గడ్డ ఇందిరమ్మ కాలనీలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గమ్మ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తనయుడు వనమా రాఘవేంద్రరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కాంగ్రెస్ నాయకుల సందడి...**

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆళ్ల మురళి, పాల్వంచ మండల అధ్యక్షుడు నూకల రంగారావు, రైల్వే బోర్డు



సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బతుకమ్మ, దసరా వంటి పండుగలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అన్నదానంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మునిగడప పద్మ, ఆకునూరి సుప్రియ, మాజీ కౌన్సిలర్ మునిగడప వెంకన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్ పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు లక్ష్మణ్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు. పంజాబ్‌గడ్డ ఇందిరమ్మ కాలనీలో భక్తుల సందడితో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## ఐడీఓసీలో ఏడో రోజు బతుకమ్మ సంబరాలు

**వేపకాయల బతుకమ్మతో సందడి.. ఆటపాటలతో అలరించిన మహిళా ఉద్యోగులు**

కొత్తగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని ఐడీఓసీలో ఏడో రోజు బతుకమ్మ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ శాఖల మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, మహిళల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు నిదర్శనమని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. డీఎంహెచ్ఓ, డీసీహెచ్ఎస్, జీజీహెచ్ఎస్, డీఈఓ, డీఐఈఓ, డీడీ ట్రైబల్ వెల్ఫేర్, డీవైఎస్ఓ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్వారావుపేట 2బి బార్ లైసెన్స్ దక్కించుకున్న పాల్వంచ వాసి

**లక్కీడ్రాలో బార్ లైసెన్స్ కైవసం చేసుకున్న దుబాకుల నిర్మల**

కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 16 ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 2బి బార్ లక్కీ డ్రాలో పాల్వంచకు చెందిన దుబాకుల నిర్మల లైసెన్స్ దక్కించుకున్నారు. లక్కీ డ్రా ద్వారా ఆమెకు బార్ లైసెన్స్ కేటాయింపు ఖరారైంది. పాల్వంచకు చెందిన నిర్మల అశ్వారావుపేటలో బార్ లైసెన్స్ పొందడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## సింగరేణి వర్క్‌షాప్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఆటపాటలతో సందడి.. విజేతలకు బహుమతుల ప్రదానం**

రుద్రంపూర్ అక్టోబర్ 16 ప్రభాతవార్త : సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వర్క్‌షాప్ డీజీఎం జె. క్రిస్టోఫర్ ఆధ్వర్యంలో శ్రీ అమ్మవారి ఆలయం ఎదుట జరిగిన ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు, ఆల్ట్రేడ్ అప్రెంటిస్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఉద్యోగులు, కార్మికులు ఐకమత్యంతో పండుగలు జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయని తెలిపారు. అనంతరం బతుకమ్మ వేడుకల్లో ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులకు డీజీఎం, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు బహుమతులు అందజేశారు. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పది కన్సొలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి జక్కుల గట్టయ్య, వర్క్‌షాప్ ఇంజినీర్లు బి. శంకర్, టి. అనిల్, ఏ. ఉపేందర్ బాబు, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు, మహిళా ఉద్యోగులు, అప్రెంటిస్‌లు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ నిల్వలు, విక్రయాలపై ఖమ్మం త్రీ టౌన్ పోలీసుల దాడి.

**ముగ్గురు నిందితులను అరెస్ట్. రిమాండ్ కు తరలింపు: ఇన్స్పెక్టర్ చిట్టిబాబు.**

**. ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**

ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ నిల్వలు, విక్రయాలపై పోలీసులు దాడి నిర్వహించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ చిట్టిబాబు తెలిపారు. క్రైమ్ నంబర్ 368/2026 కేసు దర్యాప్తులో భాగంగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఇన్స్పెక్టర్ చిట్టిబాబు పర్యవేక్షణలో త్రీ టౌన్ ఎస్సై కొండలరావు తన సిబ్బందితో నగరంలోని వెంకటేశ్వర నగర్ లో గల బానోత్ దేవి నివాసంలో తనిఖీలు చేసి 1 కేజీ 115 గ్రాముల గంజాయిని గుర్తించారని తెలిపారు. వారి నుండి మూడు మొబైల్ సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని విచారించగా బానోత్ సాయిరామ్ సంజయ్ వివిధ మార్గాల్లో గంజాయిని సమకూర్చగా, బానోత్ దేవి, ఆమె చిన్న కుమారుడు సంతోష్ వినియోగదారులకు విక్రయిస్తున్నట్లు పోలీస్ విచారణలో నిందితులు వెల్లడించారని పేర్కొన్నారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని రిమాండ్‌కు పంపించారాని వివరించారు. సమాచారం సేకరించి, సకాలంలో దాడి నిర్వహించి గంజాయిని స్వాధీనం చేసుకున్న దర్యాప్తు అధికారి ఎస్సై బి. కొండలరావుతో పాటు సిబ్బంది కృషిని పోలీస్ అధికారులు అభినందించారు.గంజాయి సరఫరా, అక్రమ నిల్వలు, విక్రయాలు, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# నాటు తుపాకీతో వేట.. తనిఖీలో గంజాయి ప్యాకెట్లు గుర్తింపు

**దమ్మపేట, రూరల్ ప్రభాత వార్త :**





మండల పరిధిలోని అంకంపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో నాటు తుపాకీతో అడవిలో జంతువులను వేటాడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. కొడిశెలగూడెం గ్రామానికి చెందిన పెనుబల్లి నాగులు అనే రైతు నాటు తుపాకీతో అడవిలో వేటకు వెళ్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఈ విషయమై అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టారు. దమ్మపేట ఫారెస్ట్ సెక్షన్ అధికారి (ఎఫ్ఎస్ఓ) భద్రయ్య తన సిబ్బందితో కలిసి శుక్రవారం మధ్యాహ్నం సమయంలో నాగులు నివాసంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గంజాయి సాగు, మందుగుండు సామగ్రికి సంబంధించిన అంశాలపై అధికారులు దృష్టి సారించారు. నాటు తుపాకీతో వేటకు వెళ్తున్నట్లు సమాచారం అందడంతో పాటు, పొలాల్లో గంజాయి సాగు చేస్తున్నారనే అనుమానాలపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో గంజాయి మొక్కలు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. మొత్తం మూడు పొలాల్లో సుమారు ఐదు కిలోల గంజాయి ఉన్నట్లు అధికారులు వెల్లడించినట్లు తెలిసింది. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట, నిషేధిత పంటల సాగుపై అటవీశాఖ అధికారులు నిఘా పెంచారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు, తదుపరి చర్యలపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది.

# తల్లాడ పంచాయతీలో బతుకమ్మ సందడి

**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన సర్పంచ్ ఎంపీడీవో తహసిల్దార్ డి ఎల్ పి ఓ**

**తల్లాడ అక్టోబర్ 16 ప్రభాతవార్త**





మేజర్ పంచాయతీ పాలకవర్గం విజయం సాధించి ఏడాది కూడా పూర్తిగా క ముందు వచ్చిన దసరా పండుగను పాలకవర్గం పంచాయతీ సిబ్బంది హుషారుగా సిబ్బందితో కలిసి బతుకమ్మాడారు సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి సిబ్బంది ఉదయం నుండి హుషారుగా కనిపించారు సాయంత్రం బతుకమ్మ ఆడిన ప్రదేశానికి డి ఎల్ పి ఓ కె విజయలక్ష్మి తాసిల్దార్ టి కరుణాకర్ రెడ్డి ఎంపీడీవో శ్రీధర్ రాజు శ్రీహరి కృష్ణ సూపరిటెంట్ వాణిశ్రీ హాజరై ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు ప్రధానంగా సర్పంచ్ మాత్రం మహిళలకు దీటుగా బతుకమ్మ ఆడి చూపరులను ఆకట్టుకున్నాడు 60 సంవత్సరాల వయసులో మహిళలకు దీటుగా తన బాల్య మిత్రులతో కలిసి హుషారు తెప్పించారు

# నూతనకల్‌లో ఘనంగా మణికంఠ పుణ్యక్షేత్రం ప్రతిష్ట

**తల్లాడ అక్టోబర్ 16 ప్రభాతవార్త**





మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో శుక్రవారం నేత్రానంద శ్రీగిరి మణికంఠ పుణ్యక్షేత్ర ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ జరిగింది 365 మహాలింగాలు స్వామియే శరణం అంటూ శరణు ఘోషతో భక్తులు నినాదాలు చేశారు అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో చుట్టుపక్కల మండలాల నుండి తరలివచ్చారు .ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమై దయానంద్ ను తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదనాచారిని నిర్వాహకులు సన్మానించి పూజలు చేశారు అయ్యప్ప భక్తుల ఆటపాటలతో నూతనకల్ గ్రామానికి సమీపంలో రహదారులు కిటకిటలాడాయి ఈ కార్యక్రమంలో గొడుగునూరు లక్ష్మిరెడ్డి దుండేటి వీరారెడ్డి గోవింద శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్ జక్కంపూడి కిషోర్ అడపా అనిల్ భూక్య కాశోజినూతనకల్ మాజీ సర్పంచులు తూము శ్రీనివాసరావు లక్ష్మణరావు తహసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి గోగుల వెంకటేశ్వరరావు, జి పి ఓ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన నాయకులు



**..తల్లాడ, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** అన్నారు గూడెం గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరావును మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గొర్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయన శుక్రవారం స్వగృహానికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న నాయకులు ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మారెళ్ళ దేవేంద్రరావు, వార్డు మెంబర్ సూదా హనుమంతరావు, కొత్తపల్లి దానయ్య ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## మణుగూరు ఏరియా లో బతుకమ్మ సంబురాలు



**మణుగూరు, ప్రభాత వార్త అక్టోబర్ 16:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం మహిళా ఉద్యోగుల డిపార్ట్‌మెంటల్ బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఉత్సాహంగా ఆటపాటలు, నృత్యాలు చేస్తూ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏరియా జీఎం దుర్గం రామచందర్



మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెబుతున్నారని ప్రశంసించారు. భవిష్యత్ తరాలకు ఈ పండుగ విశిష్టతను తెలియజేప్పాలని ఆకాంక్షిస్తూ మహిళా ఉద్యోగులందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. వెంకట రామారావు, వి. మధన్ నాయక్, రాంబాబు, రమేశ్, ఇ. శ్రీనివాస్, పి. రమేశ్, పర్యావరణ అధికారి జే. శ్రీనివాస రావు, బి. శ్యామ్ ప్రసాద్, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ సాయిల సురేశ్, సీనియర్ పర్సనల్ అధికారులు కే. శ్రీనివాస్, వి. రామేశ్వర రావు, ఆర్. రాంబాబు, ఇతర అధికారులు, జీఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వ్యక్తిని బలిగొన్న కారురోడ్డు పక్కన నిలబడి ఉండగా ఢీ.. చికిత్స పొందుతూ మృతి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



పోలీస్ స్టేషన్‌కు వెళ్లేందుకు రోడ్డు పక్కన నిలబడి ఉన్న వ్యక్తిని అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందిన విషాద ఘటన లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. గుంటి అనిల్ ప్రకాష్ మధ్యాహ్నం 12.15 గంటల సమయంలో స్టేషన్ గేటు బయట రోడ్డు పక్కన నిలబడి ఉండగా ఇల్లందు నుంచి కొత్తగూడెం వైపు వస్తున్న కారు ఢీకొట్టింది. అనంతరం పక్కనే ఉన్న ఆటోను కూడా ఢీకొట్టడంతో అందులో ఉన్న కాకాటి సందీప్ కిందపడి గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో అనిల్ ప్రకాష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఘటనకు కారణమైన కారు డ్రైవర్ తంగేళ్లపల్లి శ్రీధర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా విషాదాన్ని నింపింది.

## 86 ఏళ్ల వృద్ధుడు అదృశ్యం

**భద్రాచలం క్రైమ్ ,ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణంలోని ఆర్యవైశ్య సత్రం ఎదురుగా నివాసముంటున్న యాసరపు లక్ష్మణ్ (86) ఈ నెల 13న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భద్రాచలం టౌన్ పోలీసులు ఆచూకీ కోసం గాలిస్తున్నారు. అదృశ్యమైన సమయంలో తెల్లటి ప్యాంటు, నల్లటి టీషర్టు ధరించి ఉన్నారు. ఆయన ఆచూకీ తెలిసినవారు 8712682160, 8712682105 నంబర్లకు సమాచారం అందించాలని సీఐ ఎస్. రాజు కోరా రు.






## భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐగా పగడాల

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:



భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐగా పగడాల కేశవులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా చర్ల నుంచి భద్రాచలం ట్రాఫిక్ విభాగానికి ఆయన నియమితులయ్యారు. గతంలో దుమ్ముగూడెం ఎస్ఐగా పనిచేసిన కేశవులు, తాజాగా పట్టణ ట్రాఫిక్ బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఈ విభాగంలో విధులు నిర్వహించిన తిరుపతి స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. పుణ్యక్షేత్రమైన భద్రాచలానికి నిత్యం భక్తులు, పర్యాటకులు, వివిధ ప్రాంతాల నుంచి వాహనాలు వస్తుంటాయి. ఈ నేపథ్యంలో ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద ట్రాఫిక్ నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. నూతన ట్రాఫిక్ ఎస్ఐ కేశవులుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కొమరం భీమ్ విగ్రహా ఆవిష్కరణ

### ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 16)



దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు సెంటర్లో ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో నిర్మించిన కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు ఈనెల 22వ తేదీన కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు అలాగే విగ్రహ ఆవిష్కరణ అనంతరం దుమ్ముగూడెం పి హెచ్ సి వద్ద క్రీడా మైదానంలో భారీ బహిరంగ సభను కూడా నిర్వహించనున్నారు ఈ క్రమంలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఇద్దరు విగ్రహం వద్ద ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్య సంఘాల గౌరవ అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు

## మూల నక్షత్రం సందర్భంగా సరస్వతీ దేవిగా అమ్మవారి అలంకరణ

### చిన్నారులతో సరస్వతీ దేవి పూజలు భక్తులకు తీర్థప్రసాద వితరణ

సారపాక, ప్రభాతవార్త:



సాకేతపురి వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా 21వ వార్షిక ఉత్సవాల్లో భాగంగా మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో సరస్వతీ దేవి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విద్యకు అధిదేవత అయిన సరస్వతీ దేవిని పూజించడం ద్వారా చిన్నారులకు విద్యాబుద్ధులు, జ్ఞానం, విజ్ఞానం కలగాలని నిర్వాహకులు ఆకాంక్షి ంచారు. చిన్నారులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. సాకేతపురి వర్తక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతోకొనసాగుతున్నాయి.

## మంత్రి సీతక్కకు ఆహ్వాన పత్రిక అందించిన ఆదివాసీ నాయకులు

### ములకపాడులో ఈనెల 22న కొమరం భీమ్ విగ్రహావిష్కరణ

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 16)



ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహావిష్కరణకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కకు దుమ్ముగూడెం మండల ఆదివాసి ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు శుక్రవారం ఆహ్వాన పత్రికను అందించారు ములుగు జిల్లా తాడ్వాయి గ్రామంలో తెలంగాణ పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ( సీతక్క) ను దుమ్ముగూడెం మండల ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ వేదిక సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు అక్టోబర్ 22న దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు సెంటర్లో ఏర్పాటు చేసిన ఆదివాసి పోరాటయోధుడు కొమరం భీమ్ విగ్ర ఆవిష్కరణకు రావాలని ఆహ్వాన పత్రికను అందించారు మంత్రి రాకకై మండలంలోని ఆదివాసి ప్రజలు మహిళాలు ఆదివాసి సంఘాల నాయకులు ఎదురుచూస్తున్నారని మంత్రికి వివరించారు కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ కోసం తగిన ఏర్పాట్లను సిద్ధం చేశామని మంత్రికి వివరించారు అందుకు మంత్రి సీతక్క సానుకూలంగా స్పందిస్తూ ఈనెల 22న ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణకు హాజరవుతానని ఆదివాసి సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కుంజా శ్రీనివాసరావు సర్పంచులు పొడియం సుబ్బారావు కుర్సం రవి, మాజీ ఎంపీటీసీ సోడే తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మోలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యం

### ముసలిమడుగులో రూ.2.50 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రం సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో, విద్యుత్ మోలిక సదుపాయాల కల్పనే లక్ష ్యంగా ప్రజా ప్రభుత్వం విద్యుత్ సబ్స్టేషన్ లు నిర్మిస్తుందని ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండలంలోని ముసలిమడుగు గ్రామపంచాయతీలో రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం (సబ్‌స్టేషన్) నిర్మాణ పనులకు శుక్రవారం పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం లక్ష ్యంగా చేపడుతున్న ఈ నిర్మాణం స్థానిక ప్రాంత అభివృద్ధిలో కీలక ముందడుగుగా నిలవనుందని అన్నారు. సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే ముసలిమడుగు గ్రామపంచాయతీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు, రైతులకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ ఎంతో కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మోలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నూతన విద్యుత్ ఉపకేంద్రం ద్వారా సరఫరా వ్యవస్థ మరింత పటిష్టమవడంతో పాటు, స్థానికంగా ఎదురయ్యే విద్యుత్ సమస్యలను తగ్గించేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపడుతున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజల అవసరాలను గుర్తించి మెరుగైన మోలిక సదుపాయాలు కల్పనే లక్ష ్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనకు, రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ముసలిమడుగులో రూ.2.50 కోట్లతో చేపట్టనున్న ఈ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపడటంతో పాటు ప్రజలకు, రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహమూద్ ఖాన్, పార్టీ జిల్లా కార్యదర్శి వారాల వేణు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, ఎస్ సి మహేందర్ డిఈ జీవన్ కుమార్ కన్స్ట్రక్షన్ డిఈ వెంకటేశ్వరరావు ఏడ్డి నరసింహారావు కన్స్ట్రక్షన్ ఏడి మధుఏఈ లు ఉపేందర్, వెంకటేశ్వరరావు, ఎస్ ఎల్ ఐ సత్యనారాయణ, ఎల్ ఐ లు సురేష్, రమేష్, భాస్కర్, తాసిల్దార్ కెఆర్ కే ప్రసాద్, ఎంపీ ఓ రామకృష్ణ, మండల హౌసింగ్ శాఖ ఏఈ ఉదయ్ కిరణ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు పుణ్యం సురేందర్, బాదం వెంకటేశ్వర రెడ్డి, శర్వనాగమణి, తాటి లక్ష్మి ్మ, తాటివాణి, బొల్లి నిరోష, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఇంగువ రమేష్, కైపు శ్రీనివాసరెడ్డి, తిరుపతి చంటి, దాసరి సాంబ, పార్టీ మండల యువజన ఉపాధ్యక్షులు దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, చిలంకూరి భాస్కరరావు, చెంచలపు శ్రీనివాసరావు, సంజీవరావు, మహిళా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జాగృతి చర్ల మండల అధ్యక్షుడిగా కంద్రపు వెంకట్ రెడ్డి

### యూత్ అధ్యక్షుడిగా బోరా పెద్ది రెడ్డి నియామకం

చర్ల అక్టోబర్ 16( ప్రభాతవార్త ) :





రెడ్డి జాగృతి చర్ల మండల నూతన అధ్యక్షుడిగా కంద్రపు వెంకట్ రెడ్డి, యూత్ అధ్యక్షుడిగా బోరా పెద్ది రెడ్డి నియమితులయ్యారు. ఈ నియామకాలతో చర్ల మండలంలో రెడ్డి జాగృతి సంస్థను మరింత బలోపేతం చేస్తూ, సామాజిక వర్గ ఐక్యతకు కృషి చేయాలని పలువురు ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా నియమితులైన కంద్రపు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రెడ్డి జాగృతి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సామాజిక వర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, వర్గ ఐక్యతను కాపాడుతూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. సమాజంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం యూత్ అధ్యక్షులు బోరా పెద్ది రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా యువతకు ప్రాధాన్యతనిస్తూ, వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. యువతను ఐక్యంగా ముందుకు నడిపిస్తూ, సమాజ సేవ పట్ల బాధ్యత కలిగిన, మంచి ఆలోచనలు మరియు నాయకత్వ లక్షణాలు ఉన్న యువకులను తయారు చేయడమే తన లక్ష ్యమని అన్నారు. యువతలో చైతన్యం తీసుకువస్తూ, రెడ్డి జాగృతి సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పెద్దల సలహాలు, సూచనలతో పాటు యువత సహకారంతో సంస్థను మండలంలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని బోరా పెద్ది రెడ్డి స్పష్టం చేశారు.

# పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ కార్డులు సత్వరమే మంజూరు చేయాలి

**టియుడబ్ల్యూజే(టి జె ఎఫ్)**

**జిల్లా అధ్యక్షులు**

**ఆకుతోట ఆదినారాయణ**

**జిల్లా కలెక్టర్ కు టి జె ఎఫ్**

**జర్నలిస్టుల బృందం వినతి**



ఖమ్మం అక్టోబర్ 16 ప్రభాత వార్త:

ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు రెండవ విడతలో విడుదల కావలసిన అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డిమాండ్ చేశారు. ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను టి జే ఎఫ్ జర్నలిస్టుల బృందం శుక్రవారం కలిసి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న పెద్ద పత్రికలు, మీడియం, చిన్న పత్రికలు, అదేవిధంగా కేబుల్ చానల్స్, డెస్క్ జర్నలిస్టులకు మంజూరు కావాల్సిన అక్రిడేషన్ కార్డులను సకాలంలో ఇవ్వకుండా ఐ అండ్ పి ఆర్ అధికారులు నిరక్ష ్యం చేస్తున్నారని, అక్రిడేషన్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసిన కూడా ఇంతవరకు కార్డులు ఇవ్వకుండా జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దాదాపు జిల్లాలో 290 కి పైగా అక్రిడేషన్ కార్డులు ఇంకా మంజూరు కావాల్సి ఉందని, అనేక ఆటంకాలు సృష్టిస్తూ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ.. పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని అక్కడే ఉన్న డిపిఆర్ఓ గౌస్ పాషా ను ఆదేశించారు. కాలయాపన చేయకుండా సకాలంలో అక్రిడేషన్లు ఇవ్వాలని, కేబుల్, డెస్క్ జర్నలిస్టులకు, అదేవిధంగా బిగ్ పేపర్లకు, మీడియం, స్మాల్ పేపర్లలో ఇంకా పెండింగ్ లో ఉన్న వారందరికీ తక్షణమే అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మందుల ఉపేందర్, ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, మందటి వెంకటరమణ, అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఫోటోగ్రాఫర్ రాజు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి,ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు,పానకాలరావు,జీవన్ రెడ్డి, రేపాక యాదగిరి, నగర కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు యలమందుల జగదీష్, కరీష అశోక్, జిల్లా నాయకులు మోహన్, కె.వి, సాయి, కళ్యాణ్, నాగరాజు, తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ ,మహిళ ప్రతినిధులు రోజా, మాధవి, కిరణ్మయి, రవి, పెంటి వెంకటేశ్వర్లు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.




## టీజీట్రాన్స్‌కో లో బతుకమ్మ సంబరాలు

ఖమ్మం అక్టోబర్ 16, ప్రభాత వార్త:



టీజీట్రాన్స్ కో, ఖమ్మం సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. రామ్ అబు ,బతుకమ్మ కమిటీ స్పోర్ట్స్ కౌన్సిల్, ఓఎంసీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

## లకారం జంక్షన్‌లో

# ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**5 బుల్లెట్ వాహనాలు స్వాధీనం,**

**నంబర్ ప్లేట్లు లేని 25 వాహనాలకు జరిమానాలు**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

ఖమ్మం నగరంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను అరికట్టే లక్ష ్యంతో ట్రాఫిక్ సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐలు రవి, రాము సిబ్బందితో కలిసి ఈరోజు సాయంత్రం లకారం జంక్షన్ వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడటం, నిబంధనలకు విరుద్ధంగా బుల్లెట్ మోటార్ సైకిళ్లకు శబ్దం ఎక్కువగా వచ్చే సైలెన్సర్లు వినియోగించడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఐదు బుల్లెట్ మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా నంబర్ ప్లేట్లు లేని 25 వాహనాలను గుర్తించి జరిమానాలు విధించారు.ప్రతి వాహనానికి తప్పనిసరిగా ముందు, వెనుక స్పష్టంగా కనిపించే విధంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలి. నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరుగుతుందని తెలిపారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వినియోగించరాదని, అధిక శబ్దం కలిగించే నిబంధనలకు విరుద్ధమైన సైలెన్సర్లను ఉపయోగించరాదని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం నిర్వహించే ప్రత్యేక తనిఖీలకు వాహనదారులు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు.




## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించబడుతాయని. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 23వ తేదీలోపు సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 ్ల 8 సైజ్ ఫోటోలనుపెన్ డ్రైవ్లో సాఫ్ట్ కాపీ ని పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని పోలీస్ పి ఆర్ వో సెక్షన్ లో అందజేయాలన్నారు.ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2025 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరిన్ని వివరాల కోసం 8712659256 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు.

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కి సెలవులు

ఖమ్మం వ్యవసాయం అక్టోబర్ 16.(ప్రభాతవార్త)

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కి ఈరోజు (శనివారం) నుండి, 21/10/26 (బుధవారం) వరకు వారాంతపు, దసరా సెలవులని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. తిరిగి మార్కెట్ 22/ 10/ 26 గురువారం నాడు యధావిధిగా మార్కెట్లో క్రయ,విక్రయాలు జరుగుతాయని ఒక ప్రకటనలు తెలియజేశారు. కావున రైతు సోదరులు మార్కెట్ కి తమ వ్యవసాయ ఉత్పత్తులు తీసుకువస్తే క్రయ, విక్రయాలు లేనందున ఈ విషయాన్ని గమనించి సెలవు రోజులలో తమ ఉత్పత్తులను మార్కెట్ తరలించ వద్దని కార్యదర్శి ఒక ప్రకటనలో కోరనైనది.

## వెల్నెస్ సెంటర్ ఖాళీల భర్తీకి మెరిట్ లిస్ట్ ప్రదర్శన

**ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్**

ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్16(ప్రభాత వార్త )

ఖమ్మంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జి జి హెచ్ ) నందు గల ఈ జె హెచ్ ఎస్ వెల్నెస్ సెంటర్‌లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్న మెడికల్ ఆఫీసర్, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్, ఫిజియోథెరపిస్ట్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ లిస్టును విడుదల చేయడం జరిగిందని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెరిట్ జాబితాలో అభ్యర్థుల మార్కులు, అనుభవం, ఇతర వివరాలను వెల్లడించినట్లు అన్నారు.ప్రచురించిన వివరాలపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, సంబంధిత అభ్యర్థులు తగిన ఆధారాలతో ఈ నెల 17 (శనివారం) నుండి ఈ నెల 19 (సోమవారం) వరకు ఖమ్మంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మెడికల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సమర్పించవలసిందిగా తెలిపారు. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. జి జి హెచ్ ఖమ్మం. కం ను సందర్శించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాణసంచా దుకాణాల ఏర్పాటుకు తాత్కాలిక లైసెన్సుల జారీ కోసం దరఖాస్తుల స్వీకరణ

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా (టపాసుల) విక్రయ దుకాణాలను ఏర్పాటు చేయాలనుకునే వారు తాత్కాలిక లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అక్టోబర్ 17 నుండి 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని,గడువు ముగిసిన తర్వాత అందిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోరన్నారు. దరఖాస్తులతో జత చేయాల్సిన పత్రాలుజిల్లా అగ్నిమాపక అధికారి నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (వివీది).ప్రభుత్వ భూమిలో దుకాణం ఏర్పాటు చేసుకునే వారికి సంబంధిత మున్సిపల్/గ్రామపంచాయతీ అధికారుల నుంచి భూమి అనుమతి పత్రం.ప్రైవేటు స్థలంలో దుకాణం ఏర్పాటు చేసుకునే వారికి స్థల యజమాని నుంచి వివీది లేదా అద్దె/అనుమతి ఒప్పందం.గత సంవత్సరం లైసెన్స్ పొందిన వారు ఆ లైసెన్స్ ప్రతిని జతచేయవచ్చు.దుకాణం స్థల ప్రణాళిక (సైట్ ప్లాన్) బ్లూప్రింట్ కాపీ.6.వాణిజ్య పన్నుల శాఖ/జీఎస్టీ శాఖ జారీ చేసిన క్యాజువల్ టాక్సబుల్ పర్సన్ సర్టిఫికెట్ కాపీ.లైసెన్స్ ఫీజు రూ.1,500 చెల్లించిన రసీదు. ఈ మొత్తాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కలెక్టరేట్ బ్రాంచ్, ఖమ్మంలో సంబంధిత ఖాతా వివరాల ప్రకారం చెల్లించాలి.దరఖాస్తు సమర్పించాల్సిన విధానంపేర్కొన్న పత్రాలన్నింటినీ జతచేసి, పేలుడు పదార్థాల నిబంధనలలోని ..ఫారం ఏఈ 5..లో దరఖాస్తును మాన్యువల్‌గా పూర్తి చేసి, సంబంధిత డివిజన్ ఏసీపీ (ఏసీపీ ) కార్యాలయంలో పరిశీలన నిమిత్తం సమర్పించాలి.అవసరమైన పత్రాలు లేకుండా సమర్పించిన దరఖాస్తులను తిరస్కరిస్తారు. బాణసంచా దుకాణాల నిర్వాహకులు లైసెన్స్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ కమిషనర్ సూచించారు.




# సమాజంలో సుఖశాంతులు వెల్లివిరియాలి

**అన్నదానం అత్యంత పవిత్రమైన కార్యం**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

సమాజంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణ పరిధిలోని గాజులరాజం బస్తీ, నెహ్రూ బస్తీ తదితర ప్రాంతాల్లో ఉత్సవ కమిటీలు ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారి మండపాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అనంతరం నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ



కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటామన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పండుగలు, ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజహితమైన సేవా భావాన్ని, పరస్పర సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పేదలకు ఆకలి తీర్చే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అత్యంత అభినందనీయమని కొనియాడారు. బస్తీలలో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో అసమానతలు తొలగి, సర్వజనుల సంక్షేమం వర్ధిల్లాలని ఆయన కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు, నాయకులు గడ్డం శాంతిప్రియ, దాసరి శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, గడ్డం రాజయ్య, ప్రభాకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్.. సీఎంకు పాలాభిషేకం

**రుద్రంపూర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 బోనస్ ప్రకటించడంతో కార్మికుల్లో హర్షం వ్యక్తమైంది. కొత్తగూడెం ఏరియాలోని వీకేఓసీలో శోధా కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో పనిచేస్తున్న అర్హులైన కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ మంజూరు చేయడంపై కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బోనస్ ప్రకటించడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని కార్మికులు పేర్కొన్నారు. ఈ నిర్ణయం తమ కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరటనిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

## గ్రంథాలయంలో ఘనంగా ఏడవ రోజు బతుకమ్మ వేడుకలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను జిల్లా కేంద్ర గ్రంథాలయం, భద్రాద్రి కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఏడవ రోజు శుక్రవారం యాపకాయల బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథాలయ కార్యదర్శి కె. కరుణ కుమారి, గ్రేడ్ 2 గ్రంథపాలకురాలు ఎస్. లలిత కుమారి, జి. మణి మృదుల, గ్రంథాలయ ఇన్‌చార్జి నవీన్ కుమార్ పాల్గొన్నారు. అలాగే గ్రంథపాలకులు



శ్రీనివాస్, నాగన్న, రవి, మధుబాబు, వాణి, రుక్మిణి, గీత, వినోద్, ఈశ్వరి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

## కాంట్రాక్ట్ కార్మికుల బోనస్‌పై ఏఐటీయూసీ ధర్నా

**రూ.5,500 బోనస్ సరిపోదు..**

**రూ.25 వేల బోనస్ చెల్లించాలి: అక్బర్ అలీ**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.25 వేల దసరా బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వం కేవలం రూ.5,500 ప్రకటించడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెంలోని ఇల్లందు బంగ్లాస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ మాట్లాడుతూ.. సంస్థ అభివృద్ధికి కష్టపడుతున్న కాంట్రాక్ట్ కార్మికుల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. బోనస్‌ను పెంచి ప్రకటించాలని, జీఎస్టీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేక జీవో ద్వారా వేతనాలు పెంచాలని, కనీస వేతనం రూ.26 వేలకు తగ్గకుండా చెల్లించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. యూనియన్ ఉపాధ్యక్షుడు కేడబ్ల్యూ క్రిస్టఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి ఎర్రగాని కృష్ణయ్యతో పాటు పలువురు కార్మిక సంఘం నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 16 :**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోతు మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఏన్కూరు మండలం నాచారంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు, సర్పంచులు, మండల, గ్రామ నాయకులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జూలూరుపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపాలి**

**ఎకరాకు రూ30 వేల పరిహారం ఇవ్వాలి**

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 16:**

ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. జూలూరుపాడు మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ30 వేల చొప్పున కరువు పరిహారం అందించాలని కోరారు. శుక్రవారం జూలూరుపాడు లో జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా చంద్ర నరేంద్రకుమార్ హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రైతులు పంటల సాగుకు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టారని, తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆశించిన స్థాయిలో దిగుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. చేతికి వచ్చిన పంటలనైనా



కాపాడుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం నమోదైన జిల్లాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కూడా ఒకటని, జిల్లాలోని అనేక మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. వర్షాలు లేక చెరువులు, కుంటలు అడుగంటిపోతున్నాయని, భూగర్భ జలమట్టం కనిష్ట స్థాయికి పడిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో విఫలమైందని విమర్శించారు. జిల్లాలో గోదావరి జలాలను అందించే ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని, ప్రస్తుతం సాధ్యమైనంత మేరకు గోదావరి జలాలతో చెరువులు, కుంటలను నింపి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. పంటలను కాపాడేందుకు అవసరమైన సాగునీరు అందించడంతోపాటు భూగర్భ జలాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పొరుగు రాష్ట్రాలు ఇప్పటికే కరువు ప్రాంతాలను ప్రకటించి రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు చేపడుతున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. పత్తికి కనీస మద్దతు ధర క్వింటాకు రూ13 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగుల్‌మీరా, ఎల్లంకి మధు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, గుండెపిన్ని మధుసూదన్‌రావు, కంచర్ల రాఘవేంద్రరావు, వలమల్ల సామేలు, హలావత్ బద్రు, కొండ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు జక్కా నాగభూషణం

**బోనకల్, ప్రభాతవార్త :**

రాజకీయాలు రోజురోజుకూ కలుషితమవుతున్న నేటి కాలంలో, తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా జీవించిన ఆదర్శప్రాయుడు జక్కా నాగభూషణం అని సిపిఐ జిల్లా కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి కొనియాడారు. మండలంలోని ముష్టికుంట్లలో సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం తృతీయ వర్ధంతి సభను గురువారం రాత్రి బోయినపల్లి బసవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పార్టీ వతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాగభూషణం చిత్రపటానికి జమ్ముల జితేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కమ్యూనిస్టు నాయకుడు జక్కా నాగభూషణమని, కడు పేదిరకంలో సైతం ఎత్తిన ఎర్రజెండాను దించకుండా, అంతిమయాత్ర వరకు అదే జెండాతో పయనించిన గొప్ప వ్యక్తిగా



నిలిచాడన్నారు. గ్రామంలో భూ, ఆస్తి వివాదాలు, కుటుంబ తగాదాలు ఏవైనా సరే ఇరుపక్షాలను సమన్వయం చేస్తూ నిష్పక్షపాతంగా పరిష్కరించే పంచాయతీ పెద్దగా ఆయనకు పేరుందని, ఆయన జీవిత చరిత్రను నేటి యువతకు అందించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవతున్నాయని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కంటే కార్పోరేట్ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందని. ధరల పెరుగుదలతో సామాన్యుల జీవనం భారంగా మారుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు, వ్యవసాయ కార్మికులకు, కూలీలకు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కార్యరూపంలో పెట్టాలని సూచించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, సంక్షేమ పథకాలను రాజకీయాలను అతీతంగా అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాటాలు సాగిస్తుందని జమ్ముల జితేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల నాయకులు ఆకెన పవన్, యర్రగందుల యాదగిరి, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, కొంగర భాస్కరరావు, కుటుంబ సభ్యులు లెనిన్, విశాలాంధ్ర, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ అసమర్థ పాలన వల్లనే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం: కమల్ రాజ్

**మధిర అక్టోబర్ 16 ప్రభాతవార్త**

కాంగ్రేస్ పార్టీ అసమర్థ పాలన వల్లనే రాష్ట్రం లో కరెంటు కష్టాలు మొదలయ్యాయని జడ్పీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి లింగాల.కమల్ రాజు అన్నారు. శుక్రవారం స్థానిక నాయకులు తో కలిసి మధిర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీకటి రాష్ట్రం నుండి 24గంటలు విరామం లేకుండా కరెంటు ఇచ్చే విధంగా రాష్ట్రాన్ని మాజీ సీఎం కెసిఆర్



తయారు చేశారని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 3సంవత్సరాలకే అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు.అధికారులు మీద చర్యలు తీసుకుంటే పరిష్కారం కాదని సంబంధిత మంత్రి పై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం మానుకుని పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు .సమావేశంలో మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు.నాగేశ్వరరావు పట్టణ మాజీ కార్యదర్శి అరిగె.శ్రీనివాస రావు కౌన్సిలర్ వైవి.అప్పారావు శివాలయం కమిటీ మాజీ చైర్మన్ వంకాయలపాటి.నాగేశ్వరరావు నాయకులు పల్లపాటి.కోటేశ్వర్ రావు నాగులంచ.రామారావు చీదిరాల.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గురువే మనకు మార్గ నిర్దేశకుడు

## యోగ గురువును సన్మానించిన సభ్యులు

**మధిర అక్టోబర్ 16 ప్రభాతవార్త**

చదువుల తల్లి సరస్వతి దేవి ప్రతిరూపంగా విద్యార్థుల యువత భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులైన గురువులే మనకు శ్రీరామరక్ష అని పలువురు అభిప్రాయపడ్డారు. శుక్రవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సరస్వతి దేవి రూపంలో అమ్మవారిని పూజించే క్రమంలో యోగా గురువు నాళ్ళ శ్రీనివాసరావును యోగసాధకులు ఘనంగా సన్మానించారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో కొనసాగుతున్న నిత్య యోగ సాధన శిక్షణ శిబిరాల లో భాగంగా సుమారు 60 మందికి పైగా యోగా శిక్షణ పొందుతున్న సంగతి



తెలిసిందే. ఈ నేపథ్యంలో కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ళ పురుషోత్తమరావు చారు గుండ్ల నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదసరా నవరాత్రుల లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రం చాలా మంగళకరమైన రోజు కాబట్టి చదువుల తల్లి సరస్వతి దేవిని పూజించుకోవాలి అంటే మనం కూడా మన గురువులను పూజించాలి అనే ధ్యేయంతో గత 25 సంవత్సరాల నుంచి ఉచితంగా యోగ నేర్పుతూ ఎంతోమంది అనారోగ్యంగా ఉన్న వ్యక్తులను ఆరోగ్యంగా బలపరిచిన యోగ గురూజీ నాళ్ళ శ్రీనివాసరావు గురూజీని సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు శ్యామలరావు, లింగంపల్లి అప్పారావు, కిషోర్, పుల్లారావు, ఆర్టీసీ రాజు, శ్రీనివాసరావు, సత్యనారాయణ,దుర్గాప్రసాద్, కె.పి, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, నంద, కిషోర్, టీచర్ మల్లరాజు , విశ్వేశ్వరరావు,శ్రీనివాసరావు, లగడపాటి తిరుపతరావు, నరసింహారావు,హైందవి, లక్ష్మి, రాధా రాణి,జ్యోతి, శిరీష, లలిత, అనూష, సునీత, భారతి, శ్రీదేవి,తదితరులు యోగ సభ్యులు పాల్గొన్నారు.

## అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు అధికారులకు సిబ్బందికి చైర్ పర్సన్ హెచ్చరిక

**మధిర అక్టోబర్ 17 ప్రభాతవార్త**

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్పర్సన్ సుజాత రామనాథం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల సందర్శన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 17వ వార్డులో కమిషనర్ సామ్యూల్ పాల్ వైస్ చైర్పర్సన్ కోనధని కుమార్ స్థానిక కౌన్సిలర్ వినయ్ కుమార్ తోపాటు స్థానిక నాయకులతో కలిసి పర్యటన కొనసాగించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో ప్రజల నుండి పారిశుధ్యం తాగునీటి సరఫరా విద్యుత్ దీపాలు తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదన్నారు.మౌలిక వసతుల కల్పనలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా సహించేది లేదు అని అధికారులను ఆమె హెచ్చరించారు.ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ పర్యాటంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.




## కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

**బోనకల్, ప్రభాతవార్:**



మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బోనకల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు కోరారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కర్నాటి రామకోటేశ్వరరావు పిలుపునిచ్చారు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై వార్తా కవరేజీ అందించాలని ప్రెస్ మిత్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల నాయకులు ఎర్రం శెట్టి సుబ్బారావు, పాసంగులపాటి కోటేశ్వర రావు, సర్పంచ్ బద్రు నాయక్, కందుల పాపారావు, పవన్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులు పంపిణీ



**ప్రభాత వార్త ముదిగొండ**

గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా పండుగ కానుకగా సర్పంచ్ సలీమా–ఖాశిం బాబు దంపతులు నూతన దుస్తులను అందజేశారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేస్తూ తమ అభిమానాన్ని, ఆప్యాయతను చాటుకుంటున్నారు. దసరా పండుగను పురస్కరించుకుని సిబ్బందికి నూతన దుస్తులు అందజేయడంతో వారిలో ఆనందం నెలకొంది. పండుగ సమయంలో సిబ్బందిని గుర్తించి దుస్తులు అందజేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డేగల సురేష్‌తో పాటు సిబ్బంది రవి, రవీంద్రబాబు, లింగయ్య, వీరబాబు పాల్గొన్నారు.



# అప్రమత్తతే ప్రధానం

**నీరు,విద్యుత్ పొదుపుగా వాడాలి**

**యాసంగిలో వరి సాగు చేయవద్దు..**

**ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్..**

**ఖమ్మం జిల్లాలో ప్రాథమిక అంచనాల ప్రకారం 17 మండలాల్లో కరువు ప్రభావం**

**యాసంగిలో సాగునీటి విడుదల ఉండదు..**

**త్రాగునీరు, పశువుల అవసరాలకే ప్రాధాన్యం**

**పశుగ్రాసం కొరత నివారణకు ముందస్తు ప్రణాళిక.. 15 రోజుల్లో గడ్డి విత్తనాల పంపిణీ**

**ఎస్ఐఆర్ 2026లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తాం**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి గడువు**

**ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులు, ఎస్ఐఆర్ 2026, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలో నెలకొన్న ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా, చిరు ధాన్యాలు, పప్పుధాన్యాలు, తదితర ఆరుతడి పంటల సాగు వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని త్రాగునీరు, పశువుల అవసరాలకు వినియోగించాల్సి ఉన్నందున యాసంగిలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల నుంచి సాగునీటి విడుదల ఉండదని స్పష్టం చేశారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి లతో కలిసి ఎల్‌నినో ప్రభావం, ఎస్ఐఆర్ 2026, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ముందస్తుగానే రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించామని తెలిపారు. జిల్లాలో 17 మండలాల్లో సాధారణం కంటే 20 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 17 మండలాల్లో కరువు పరిస్థితులు ఉండవచ్చని గుర్తించామని, వీటిలో 10 మండలాల్లో తీవ్ర కరువు, ఏడు మండలాల్లో సాధారణ కరువు పరిస్థితులు ఉన్నట్లు వివరించారు.

గత వర్షాకాలంలో భూగర్భ జలమట్టం సుమారు 2.5 మీటర్ల లోతులో ఉండగా, ప్రస్తుతం 3.56 మీటర్ల లోతుకు పడిపోయిందని తెలిపారు. కామేపల్లి, ఎర్రుపాలెం, సత్తుపల్లి, ఏన్కూరు మండలాల్లో భూగర్భ జలాలు 5 నుంచి 10 మీటర్ల లోతుకు పడిపోయాయని పేర్కొన్నారు.

ఇటీవల తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాల వల్ల కొంత మేర భూగర్భ జలాలు పెరిగినప్పటికీ, రాబోయే 15 రోజుల్లో జల మట్టాలు మరింత తగ్గే అవకాశం ఉందని తెలిపారు.

గత వానాకాలంతో పోలిస్తే అధికారుల అవగాహన కార్యక్రమాల ఫలితంగా జిల్లాలో వరి సాగు విస్తీర్ణం సుమారు 90 వేల ఎకరాలు తగ్గి, ఇతర పంటలు వేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. బోరుబావులపై ఆధారపడి వరి సాగు చేసిన రైతులు కూడా ప్రస్తుతం నీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు.

రాబోయే వర్షాకాలం వరకు తగిన వర్షాలు కురిసే అవకాశాలు పరిమితంగా ఉన్నందున రైతులు యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు.

కరువు పరిస్థితుల్లో గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం కింద అవసరమైన పనులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. గత కరోనా కాలంలో కల్పించిన ఉపాధి కంటే ఎక్కువ పనులను ప్రస్తుతం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రైతులు, కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వీబీజీ రామ్‌జీ పథకం క్రింద భూగర్భ జలాల పెంపునకు ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, సామూహిక నీటి సంరక్షణ నిర్మాణాలు, వర్షపు నీటి సంరక్షణ గుంతలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి కాలువల్లో అడ్డంకులు, చెత్త, పిచ్చి మొక్కలను తొలగించడం వంటి పనులు చేపట్టాలని తెలిపారు.

సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను వినియోగించుకునే అవకాశం ఉన్నందున సత్తుపల్లి, వైరా ప్రాంతాల్లో సాధ్యమైనంత మేరకు చెరువులను నింపినట్లు కలెక్టర్ తెలిపారు. తుఫాను కారణంగా పాలేరు రిజర్వాయర్ లోకి వచ్చిన అదనపు నీటిని భక్త రామదాసు ఎత్తిపోతల పథకం సహా ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా వినియోగించుకుని చెరువులను నింపినట్లు వివరించారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రజల త్రాగునీటి అవసరాలకు, పశువుల నీటి అవసరాలకు ప్రాధాన్యంగా వినియోగించాల్సి ఉంటుందని చెప్పారు. యాసంగి పంటలకు ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల నుంచి సాగునీటి విడుదల ఉండదని స్పష్టం చేశారు. రైతులు ఈ విషయాన్ని గుర్తించి అధిక నీరు అవసరమయ్యే పంటల సాగుకు దూరంగా ఉండాలని సూచించారు.

వైరాలో అందుబాటులో ఉన్న నీరు సుమారు 149 రోజులు, పాలేరులో నీరు సుమారు 99 రోజుల పాటు త్రాగునీరు అందించవచ్చని తెలిపారు. వచ్చే ఆగస్టు వరకు త్రాగునీటి సరఫరా కొనసాగించేందుకు పాలేరు రిజర్వాయర్‌ను మరో రెండు నుంచి మూడు విడతల్లో నింపాల్సి ఉంటుందని చెప్పారు.

నాగార్జునసాగర్ నుంచి త్రాగునీటి అవసరాల కోసం నీటి కేటాయింపులు కోరుతూ ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రజలు నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని, నీటి వృథా, విద్యుత్ వృథాను అరికట్టాలని సూచించారు.

ఖరీఫ్ పంటలను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా ప్రయత్నిస్తుందని, పోలీస్, నీటిపారుదల, వ్యవసాయ శాఖల సమన్వయంతో అందుబాటులో ఉన్న నీటిని అవసరమైన ప్రాంతాలకు చేరేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

జిల్లాలోని సుమారు ఐదు లక్షల పశువులకు అవసరమైన నీరు, పశుగ్రాసం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే ఆగస్టు వరకు అవసరమైన పశుగ్రాసం సుమారు 7.5 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ప్రస్తుతం జిల్లాలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉందని చెప్పారు. 12 మండలాల్లో పశుగ్రాసం కొరత ఉండగా, ఏడు మండలాల్లో తీవ్ర కొరత ఉన్నట్లు తెలిపారు.

నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు 30,727 మంది పట్టభద్రులు ఓటరు నమోదుకు దరఖాస్తులు సమర్పించారని కలెక్టర్ తెలిపారు. గత 2024 ఎన్నికల్లో మొత్తం 83,879 మంది ఓటర్లు నమోదయ్యారని, ఈసారి కనీసం రెండు లక్షల మంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

గత ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకున్నవారు కూడా ప్రస్తుత ప్రక్రియలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. పట్టభద్రులు నవంబర్ 6లోగా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

దరఖాస్తుకు డిగ్రీ సర్టిఫికెట్ జతచేయాలని, సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో లేదా బూత్ స్థాయి అధికారుల వద్ద దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు.

ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10, 2026 వరకు అభ్యంతరాలు స్వీకరించే సమయం ఉంటుందని తెలిపారు. నకిలీ ధ్రువపత్రాలకు సంబంధించి ఎవరైనా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ రైతులకు వీలైనంత సహకారం అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల నుంచి విడుదల చేసే నీరు అవసరమైన రైతులకు చేరేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

యాసంగి పంటలకు సాగునీటి విడుదల ఉండదని, అధిక నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయవద్దని రైతులకు సూచించారు. నీటి పంపిణీ సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరఫున జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని, అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన వివిధ ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి జేవిఆర్‌ఓసి త్రీ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించండి

**కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డికి వివరించిన మంత్రి తుమ్మల**

**కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి రూ.100 కోట్లు కోరిన మంత్రి**

**మంత్రి కిషన్‌రెడ్డి సానుకూల స్పందన.. కోల్ ఇండియా ఎండీకి అప్పటికప్పుడే ఫోన్**



**సత్తుపల్లి అక్టోబరు 16 ప్రభాతవార్త**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జెవిఆర్‌ఓసి, కిష్టారం ఉపరితల గనులు కొనసాగుతున్నాయని అదేవిధంగాఅదనంగాజేవిఆర్‌ఓసి త్రీ బ్లాక్ ఉపరితల గని కూడా ప్రైవేట్ పరం కాకుండా సింగరేణి సంస్థకు కేటాయించాలని కేంద్ర బొగ్గు గనులు శాఖామంత్రి జి కిషన్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. హైదరాబాదులోని కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డిని శుక్రవారం కలుసుకొని మంత్రి తుమ్మల 8 ప్రధాన అంశాలపై వినతిపత్రాలు అందజేశారు.ఇప్పటికే సింగరేణి నిర్వహిస్తున్న గనులకు సమీపంలో ఈ జె.వి.ఆర్ ఓసి త్రీ బ్లాక్ ఉండటంతోఅందుబాటులోని మౌలిక వసతులను వినియోగించుకోవచ్చని వివరించారు. తద్వారా తవ్వకాలు త్వరగా ప్రారంభించడంతోపాటు అదనపు భూసేకరణ అవసరాన్ని, పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గించే అవకాశముంటుందని పేర్కొన్నారు.ఆర్ఎఫ్‌సీఎల్ సమస్యకు శాశ్వత పరిష్కారంరామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్‌సీఎల్)లో సాంకేతిక సమస్యలతో ఉత్పత్తినిలిచిపోతుండటంతో రాష్ట్రంలో యూరియా సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని మంత్రి వివరించారు. ముఖ్యంగా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఎదురైన అంతరాయాలు రబీ సీజన్‌లో రైతులకు ఎరువుల లభ్యతపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జె.పి.నడ్డాతో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, తెలంగాణ అవసరాలకు అనుగుణంగా యూరియా కేటాయింపులు ఉండేలా చూడాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయి విద్యా, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కోల్ ఇండియా సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.100 కోట్లు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఎర్త్ సైన్సెస్, మైనింగ్, జియాలజీ, పర్యావరణ అధ్యయనాల్లో ఉన్నత ప్రమాణాలతో పరిశోధనలు చేపట్టేందుకు ఆధునిక ప్రయోగశాలలు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉందని తెలిపారు. ఈ నిధులు అందుబాటులోకి వస్తే విశ్వవిద్యాలయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందనివివరించారు.

**కొత్తగూడెంలోవిమానాశ్రయానికి అనుమతులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రికోరారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే గిరిజన ప్రాంతాలకు అనుసంధానంమెరుగుపడటంతోపాటు పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికిదోహదపడుతుందని పేర్కొన్నారు. విమానాశ్రయాల ప్రాధికార సంస్థ పరిశీలించిన స్థలాలపై సాంకేతిక నివేదికను త్వరగా ఖరారు చేసి, పౌర విమానయాన శాఖతో సమన్వయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**రైల్వే లైన్లకు వేగం**

పెంచాలిరాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కీలక రైల్వే ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా రైల్వే శాఖతో సమన్వయం చేయాలని మంత్రితుమ్మల కోరారు.సత్తుపల్లి-కొవ్వూరు, పెనుబల్లి-కొండపల్లి కొత్త రైల్వే లైన్లకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఈ మార్గాలు అందుబాటులోకి వస్తే వ్యవసాయ ఉత్పత్తులు, పారిశ్రామిక సరుకుల రవాణాసులభమవుతుందని, ఖమ్మం ప్రాంతానికి ఆంధ్రప్రదేశ్‌తో రైలు అనుసంధానం మెరుగుపడి వాణిజ్యం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయనివివరించారు. పుష్కరాల నాటికి సారపాక వరకు రైలు ఇప్పటికే మంజూరైన పాండురంగాపురం- మల్కన్‌గిరి రైల్వే లైన్ పనులను వేగవంతం చేసి, వచ్చే ఏడాది భద్రాచలంలో జరగనున్న గోదావరి పుష్కరాలుప్రారంభమయ్యేలోగా భద్రాచలం సమీపంలోని సారపాక వరకు రైల్వే సదుపాయం అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మార్గం పూర్తయితే గిరిజన, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు రవాణాసౌకర్యాలు మెరుగుపడటంతోపాటు, శ్రీ సీతారామ చంద్రస్వామి దర్శనానికి, పుష్కరాలకు వచ్చే భక్తులకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా మంత్రి తుమ్మల సమర్పించిన వినతులపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖల మంత్రులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి సీఎస్ఆర్ నిధుల మంజూరు అంశంపై తక్షణమే స్పందిస్తూ మంత్రి కిషన్ రెడ్డి కోల్ ఇండియా ఎండీతో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్రానికి అవసరమైన కేంద్ర సహకారం, కీలక ప్రాజెక్టుల పురోగతిపై జరిగిన ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

# పామాయిల్ వైపు... రైతుల చూపు !!

**పత్తి.. మిర్చి సాగులో పెరుగుతున్న పెట్టుబడుల భారం**

**కూలీల కొరత.. ధరల ఒడిదుడుకులతో ప్రత్యామ్నాయ పంటపై ఆసక్తి**

**పదేళ్లలో 3 వేల ఎకరాలకు విస్తరించిన పామాయిల్ సాగు**





**జూలూరుపాడు, ప్రభాతవార్త**

ఒకప్పుడు పామాయిల్ సాగు పేరు చెబితేనే వెనకడుగు వేసిన జూలూరుపాడు మండల రైతాంగం.. ఇప్పుడు అదే పంట వైపు ఆసక్తిగా అడుగులు వేస్తోంది.. పదేళ్ల క్రితం మండలంలో ఒకరిద్దరు రైతులతో ప్రారంభమైన పామాయిల్ సాగు.. నేడు ఏకంగా 3 వేల ఎకరాలకు పైగా విస్తరించడం రైతుల్లో వచ్చిన మార్పుకు అద్దం పడుతోంది. తక్కువ శ్రమ, దీర్ఘకాలికంగా దిగుబడులు పొందే అవకాశం, విడతల వారీగా ఆదాయం, మార్కెట్లో డిమాండ్‌తో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం పామాయిల్ సాగుకు ఊతమిస్తుంది.

**పత్తి.. మిర్చికి పెరుగుతున్న పెట్టుబడి**

మండలంలో ప్రధానంగా పత్తి, మిర్చి వంటి వాణిజ్య పంటలనే రైతులు సాగు చేసేవారు. అయితే ఏటేటా పెట్టుబడుల భారం పెరుగుతుండటం రైతులకు తలనొప్పిగా మారింది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, సాగు పనులతో పాటు కూలీల ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి.

మరోవైపు పంట పనులు అవసరమైన సమయంలో కూలీలు దొరకకపోవడం రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. కూలీల కొరతతో కూలీ రేట్లు పెరగడం.. దీంతో పంట పెట్టుబడి మరింత పెరగడం సాధారణమైంది.

**పంట పండినా.. ధర దక్కేనా**

అన్ని కష్టాలను అధిగమించి పంట చేతికొచ్చే సమయానికి మార్కెట్లో ఆశించిన ధర లభించకపోవడం రైతులను కలవరపెడుతోంది. పెట్టుబడి భారీగా పెట్టి, కూలీలతో శ్రమించి పంట పండించినా.. మార్కెట్ ధరలు అనుకూలించకపోతే రైతుకు మిగిలేది నిరాశే. ఈ పరిస్థితుల్లో ప్రతి సీజన్‌లో భారీ పెట్టుబడులు పెట్టి పత్తి, మిర్చి సాగు చేయడం కంటే.. దీర్ఘకాలికంగా ఆదాయం అందించే పంటపై దృష్టి పెట్టాలని రైతులు ఆలోచిస్తున్నారు. ఆ ఆలోచనలో భాగంగానే పామాయిల్ సాగు వైపు మొగ్గు పెరుగుతోంది.

**ఒకసారి నాటితే.. ఏళ్ల తరబడి ఆదాయం**

పామాయిల్ సాగులో రైతులను ప్రధానంగా ఆకర్షిస్తున్న అంశం దీర్ఘకాలిక ఆదాయ అవకాశం. తోటను ఒకసారి అభివృద్ధి చేసిన తర్వాత అనేక సంవత్సరాల పాటు దిగుబడులు పొందే అవకాశం ఉండటంతో రైతులు దీనిని స్థిరమైన ఆదాయ వనరుగా చూస్తున్నారు.

**మూడేళ్లకే కాపు.. 20-30 ఏళ్ల వరకు దిగుబడి**

సాధారణంగా పామాయిల్ మొక్కలు నాటిన 3-4 సంవత్సరాల తర్వాత తొలి కాపు ప్రారంభమవుతుంది. తోట వయసు పెరిగే కొద్దీ దిగుబడి కూడా పెరుగుతూ.. సుమారు 5-7 సంవత్సరాల సమయంలో మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుంది. సరైన నీటి వసతి, ఎరువుల యాజమాన్యం, కలుపు నివారణ, తెగుళ్ల నియంత్రణ వంటి చర్యలు చేపడితే పామాయిల్ తోటలు సాధారణంగా 20-30 ఏళ్ల వరకు వాణిజ్యపరంగా దిగుబడులు అందించే అవకాశం ఉంది. ఇతర వాణిజ్య పంటల మాదిరిగా ప్రతి ఏడాది విత్తనాలు, పంట మార్పిడి, పంట కోతకు సంబంధించిన భారీ పనుల అవసరం తక్కువగా ఉండటం కూడా పామాయిల్ సాగుకు అనుకూలంగా మారింది. దీంతో దీర్ఘకాలికంగా ఆదాయం పొందేందుకు వీలుండటంతో రైతులు ఈ పంటపై ఆసక్తి చూపుతున్నారు.

**విడతల వారీగా గెలలు.. నిరంతర ఆదాయం**

పామాయిల్ తోటల్లో గెలలు ఒకేసారి కాకుండా విడతల వారీగా లభించే అవకాశం ఉండటంతో రైతులకు ఆదాయం కూడా దశలవారీగా వస్తుంది. సాధారణంగా రెండు, మూడు నెలలకోసారి దిగుబడి పొందే అవకాశం ఉండటం రైతులను ఆకర్షిస్తోంది. ఒకేసారి పంట చేతికొచ్చి మార్కెట్ ధరపై ఆధారపడాల్సిన పరిస్థితికి భిన్నంగా.. విడతల వారీగా గెలలు కోతకు రావడం రైతులకు కొంత ఆర్థిక వెసులుబాటు కల్పిస్తోందని రైతులు చెబుతున్నారు.

**ఒకరిద్దరితో మొదలై.. వేల ఎకరాలకు**

సుమారు పదేళ్ల క్రితం జూలూరుపాడు, కొత్తూరు గ్రామాలకు చెందిన ఒకరిద్దరు రైతులు పామాయిల్ సాగును ప్రారంభించారు. ఆ సమయంలో ఈ పంటపై పెద్దగా అవగాహన లేకపోవడంతో ఇతర రైతులు అంతగా ఆసక్తి చూపలేదు. అయితే ప్రారంభించిన రైతుల అనుభవాలు, సాగులో కనిపించిన అవకాశాలు క్రమంగా ఇతర రైతులను ఆకర్షించాయి. దీనికి తోడు ప్రభుత్వ ప్రోత్సాహం, మార్కెట్లో పామాయిల్‌కు ఉన్న డిమాండ్ రైతుల్లో నమ్మకాన్ని పెంచాయి. ఫలితంగా ఏడాది తర్వాత ఏడాది పామాయిల్ తోటల విస్తీర్ణం పెరుగుతూ వచ్చింది.

**మండలమంతా... తోటల విస్తరణ**

ప్రస్తుతం మండలంలో సుమారు 3వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పామాయిల్ సాగు జరుగుతోంది. మండలంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఈ పంట విస్తరించడం గమనార్హం. జూలూరుపాడు, వెంగన్నపాలెం, పడమట నర్సాపురం, గుండెపూడి, వినోబానగర్, పాపకొల్లు, కొత్తూరు, అన్నారుపాడు, కాకర్ల, బేతాళపాడు తదితర గ్రామాల పరిధిలో పామాయిల్ తోటలు విస్తరించాయి.

**రైతుల చూపంతా.. పామాయిల్ వైపే**



పత్తి, మిర్చి సాగులో పెట్టుబడుల పెరుగుదల, కూలీల కొరత, కూలీ రేట్ల పెరుగుదల, మార్కెట్ ధరల అనిశ్చితి వంటి సమస్యలు రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లిస్తున్నాయి. అదే సమయంలో పామాయిల్ సాగులో తక్కువ శ్రమ, దీర్ఘకాలిక దిగుబడులు, విడతల వారీగా ఆదాయం, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. ప్రస్తుతం 3వేల ఎకరాలకు పైగా ఉన్న పామాయిల్ సాగు.. రానున్న రోజుల్లో మరింత విస్తరించే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. ఒకప్పుడు "పామాయిల్ ఎందుకు?" అని ప్రశ్నించిన రైతాంగమే.. ఇప్పుడు "పామాయిల్ ఎక్కడ సాగు చేయాలి?" అని ఆలోచించే స్థాయికి రావడం మండలంలో మారుతున్న వ్యవసాయ ధోరణికి నిదర్శనం.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ఇల్లందులో 169 మంది లబ్ధిదారులకు రూ.1.06 కోట్లకు పైగా సాయం**

**కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఇల్లందు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం



కనకయ్య అన్నారు. ఇల్లందు మండలం, పురపాలక పరిధిలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. తహశీల్దార్ ఖాసీం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

**169 మందికి రూ.1.06 కోట్లకు పైగా సాయం**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 80 మంది లబ్ధిదారులకు రూ.80,09,280 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 89 మంది లబ్ధిదారులకు రూ.25,98,000 ఆర్థిక సాయం అందించారు. మొత్తంగా 169 మంది లబ్ధిదారులకు రూ.1,06,07,280 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సాయం కొంత ఊరటనిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రాధాన్యం**

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు.

ఇల్లందు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేశామని, 100 పడకల ఆసుపత్రి, సమీకృత పాఠశాల నిర్మాణాలు కొనసాగుతున్నాయని వివరించారు. నియోజకవర్గానికి త్వరలో నర్సింగ్ కళాశాల తీసుకురావడంతో పాటు ఐటీఐ కళాశాల మంజూరుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులు, వంతెనల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గత పదేళ్ల పాలనలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండల రాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగుల బతుకమ్మ సంబరాలు.

### ఆటపాటలతో సందడిగా మారిన ఎంపీడీవో కార్యాలయ ఆవరణ

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 16**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అశ్వాపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు.మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల మహిళా కార్యదర్శులు,సర్పంచులు శుక్రవారం బతుకమ్మలను అందంగా పేర్చి,సంప్రదాయ బద్ధంగా ఆటపాటలతో సందడి చేశారు.కార్యాలయ ఆవరణ బతుకమ్మ పాటలతో మార్మోగింది.ఈ వేడుకల్లో ఎంపీడీవో ముత్యాలరావు,అశ్వాపురం ఎస్ఐ బి.శాంతి సైతం ఉత్సాహంగా పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ వేడుకలకు మరింత కళ తీసుకొచ్చారు.ఈ



సందర్భంగా ఎంపీడీవో ముత్యాలరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని అన్నారు. మహిళలు, కుటుంబ సభ్యులు, వివిధ వర్గాల ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగలో సహోద్యోగులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను మరింత పెంపొందిస్తాయని తెలిపారు.అశ్వాపురం మండలంలో ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తున్న ఎస్ఐ బి.శాంతి ని ఈ సందర్భంగా



శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ప్రజలతో మమేకమవుతూ విధులు నిర్వహిస్తున్న ఆమెను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మర్రి సంధ్య,తాటి వెంకటలక్ష్మి,కోర్స అలివేలు,ఎనిక ఉషారాణి,కలేటి నాగమణి,ఇర్ప కవిత,కొండ్రు అంజమ్మ,బానోత్ సదర్‌లాల్, ముంద్రు రామకృష్ణ,కుంజా జాన్,నెల్లిపాక ఉపసర్పంచ్ అమరపురి మహేష్,పంచాయతీ కార్యదర్శులు శైలజ,వేణుప్రియ,సంధ్యారాణి,కె. జ్యోతి,జ్యోతి రెడ్డి,మధు,రమేష్, యాకుబ్,టౌఫిక్,అజహర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలచెరువును త్వరగా నింపాలి

### రైతాంగాన్ని సమీకరించి పోరాటం చేస్తాం

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 16:**

సీపీఎం మండల కమిటీ సమావేశం శుక్రవారం రామచంద్రపురంలో బద్దం శంబిరెడ్డి అధ్యక్షతన జరిగింది.వివిధ గ్రామాల్లో మృతి చెందిన సీపీఎం నాయకులకు సంతాపం తెలిపిన అనంతరం ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు చేసి,పోరాట ప్రణాళికలు రూపొందించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు



రేపాకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మారెళ్లపాడు ప్రాజెక్టు ద్వారా తుమ్మలచెరువుకు గోదావరి జలాల తరలింపు నత్తనడకన సాగుతోందని విమర్శించారు.ఇదే వేగంతో నీరు వస్తే చెరువు ఎప్పటికి నిండుతుందని ప్రశ్నించారు. తుమ్మలచెరువు త్వరగా నిండేలా రైతాంగాన్ని సమీకరించి,అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. రైట్ కెనాల్ పనులను సైతం వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఎం నాయకులు గద్దల శ్రీనివాస్, పాయం నర్సింహారావు, పినికెశి సుధాకర్ రెడ్డి, దండి రాములు, పగడాల అశోక్ రెడ్డి, బద్దం శంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లెలమడుగు హైస్కూల్లో సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 16:**

మండలంలోని మల్లెలమడుగు హైస్కూల్లో 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులతో పాటు వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఏళ్ల తర్వాత అదే పాఠశాలలో కలుసుకున్న స్నేహితులు ఆనాటి ఆటపాటలు, అల్లర్లు, మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.తమను తీర్చిదిద్దిన గురువులను గౌరవిస్తూ, చదువుకున్న పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంతో పాఠశాలకు ఆధ్యాత్మిక శోభ చేకూరడంతో పాటు పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాలు మరింత బలపడ్డాయి.బాల్య స్నేహం,గురువుల పట్ల గౌరవం,చదువుకున్న బడిపై మమకారానికి ఈ వేడుక నిదర్శనంగా నిలిచింది.

## అత్యంత వైభవంగా బతుకమ్మ సంబరాలు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16:**

మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఈ వేడుకల్లో పాల్గొని ఆడపడుచులతో కలిసి సందడి చేశారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు ఆటపాటలతో కోలాహలం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, ఆత్మగౌరవానికి మహిళల ఐక్యతకు ప్రతీక అని



పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, సంతోషమే సమాజ అభివృద్ధికి పునాది అని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా బతుకమ్మ వేడుకలు.



**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 16.**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని 23 గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి, మహిళల ఐక్యతను చాటిచెప్పే ఈ వేడుకలు కార్యాలయంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. కార్యక్రమంలో పాల్గొన్న మహిళ సర్పంచ్ లు ఆనందోత్సాహాలతో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు.

## ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ గా రఘు.

**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 16.**




మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా పూదరి రఘు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం అయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణ కృషి చేస్తూ,ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానాని ఎస్ఐ రఘు తెలిపారు.

## గోపిరెడ్డి ని పరామర్శించిన ఎస్కేటీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి.

### త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన పిచ్చేశ్వరరావు

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 16:**



అశ్వాపురం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,సూదిరెడ్డి గోపిరెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఏషియన్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో శుక్రవారం ఎస్‌కేటీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా గోపిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఆయనకు అందుతున్న వైద్య చికిత్స వివరాలను తెలుసుకుంటూ,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## కొత్త రుణాలు మంజూరు చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16:**

మణుగూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో రైతుల అవసరాల నిమిత్తం సుమారు రూ. 25 లక్షల కొత్త పంట రుణాలు మంజూరు చేయాలని ఆ సంఘం అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు ఖమ్మం సెంట్రల్ బ్యాంకు సీఈవో వెంకట ఆదిత్యను కోరారు. శుక్రవారం ఖమ్మంలో సీఈవోను మర్యాదపూర్వకంగా కలిసి సంఘం తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సహకార సంఘం సీఈవో కొంపెల్లి సునీల్, డైరెక్టర్ ప్రముఖులు గుంటుపల్లి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు నుంచి భూ సర్వే వరకు.. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు




## మామిడిగుండాల భూ రీ సర్వేకు నెల రోజుల గడువు
## జీఓ 76 దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకతకు ఆదేశాలు

**ఇల్లందు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ సేవల్లో జాప్యానికి తావులేకుండా, ప్రతి ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్



అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, మామిడిగుండాల భూ రీ సర్వేను నెల రోజుల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లందు ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్ ఓటరు నమోదు కేంద్రాలను, భూ సర్వే పనులను, సింగరేణి భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన క్షేత్రస్థాయి పరిశీలనను సమీక్షించారు. ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలిఇల్లందులోని సింగరేణి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఫారం6 ద్వారా అందిన దరఖాస్తుల వివరాలను పరిశీలించి, నమోదు ప్రక్రియ పురోగతిపై బూత్ స్థాయి అధికారులను ఆరా తీశారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని



సూచించారు. ప్రత్యేక శిబిరాల సమయంలో అధికారులు అందుబాటులో ఉండి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని, పోలింగ్ కేంద్రాల సంప్రదింపు నంబర్లను ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. నెల రోజుల్లో భూ సర్వే పూర్తి చేయాలిమామిడిగుండాల గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాత పట్టాలు, రెవెన్యూ రికార్డులు, మ్యాప్‌లు, భూముల విస్తీర్ణం, సరిహద్దుల నిర్ధారణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దుల విషయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. బోటి గుంపులో 4,733 ఎకరాల భూమి ఉన్నట్లు, గ్రామ పరిధిలోని 130వ సర్వే నంబరులో సుమారు 4,200 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్లు సర్వే సిబ్బంది వివరించారు. భూ సరిహద్దుల నిర్ధారణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించి, నెల రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దుకలెక్టర్ పర్యటన సమయంలో ఎంపీడీవో, ఏపీఎం అందుబాటులో లేకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అధికారుల పర్యటనలు, ప్రభుత్వ విధులకు సంబంధించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. జీఓ 76 దరఖాస్తులపై సమగ్ర పరిశీలఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో జీఓ నం.76 కింద సింగరేణి భూముల క్రమబద్ధీకరణ కోసం అందిన దరఖాస్తులకు సంబంధించి నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వేను కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తుల్లో పేర్కొన్న



వివరాలను స్థలాల వాస్తవ పరిస్థితులతో సరిపోల్చాలని, విస్తీర్ణం, సరిహద్దులు, వినియోగానికి సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించి, సేకరించిన వివరాలను సంబంధిత రికార్డులతో ధ్రువీకరించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఇల్లందు తహసీల్దార్ ఖాసింషా, ఎంపీడీవో ధన్సింగ్ , మున్సిపల్ కమిషనర్ సందీప్ ,జీపీఓ లక్ష్మీకాంత్, మామిడిగుండాల సర్పంచ్ ఎట్టి రమణతోపాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విస్తృత పర్యటన.

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 16:**





అశ్వాపురం మండలంలోని పలు గ్రామ పంచాయతీ లలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ శాసనసభ్యులు శుక్రవారం విస్తృత పర్యటన నిర్వహించారు. రామచంద్రాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన జక్కుల వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మొండికుంట గ్రామం లోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాసరబాద శ్రీనివాస్ ఇంటివద్ద తేనీటి విందు కార్యక్రమంలో పాల్గొని, అదే గ్రామంలో ఇటీవల శస్త్రచికిత్స చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్న పురమ లింగమ్మ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. చింతిర్యాల, చంద్రలబోడు గ్రామపంచాయతీలలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న రేగా కాంతారావు ఇటీవల కాలంలో సీనియర్ నాయకుడు ఇర్పా రామయ్య గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని నింపి సానుభూతి వ్యక్తం చేశారు. చంద్రలబోడు గ్రామపంచాయతీలో ఓకే నాగరాజు తండ్రి ఊకే భద్రయ్య మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి సానుభూతి తెలియచేశారు. అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాయం భద్రయ్య మనమరాలు రిత్విక అన్నప్రాసన వేడుకలు పాల్గొని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాబోయే కాలంలో మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు ఎవ్వరూ అధైర్య పడవద్దని, కార్యకర్తల ను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రతి పంచాయతీని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేయటానికి ప్రణాళికలు తయారు చేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కోడి అమరేందర్, మర్రి మల్లారెడ్డి, జాలే రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, మొగిళ్ళ చిన వీరారెడ్డి, మిట్టకంటి సురేందర్ రెడ్డి, బొక్కా శ్రీకాంత్ రెడ్డి, గుంపేన శ్రీను, వల్లపు కృష్ణంరాజు, కావటి శ్రీను, పాటి మన్మధ రెడ్డి, చలమల్ల శివారెడ్డి, పురమ కృష్ణ, చింతిర్యాల సర్పంచ్ కొరసా అలివేలు, గాడిద మహేష్, మందా హుస్సేన్, పున్నారావు, మాజీ సర్పంచులు పాయం భద్రయ్య కుంజా రామారావు పాల్గొన్నారు

## ఓటు హక్కును నమోదు చేసుకోవాలి.. తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి..

**తల్లాడ, అక్టోబర్ 16 (ప్రభాత వార్త):**



పట్టబద్రులందరూ తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తల్లాడ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా డిగ్రీ పట్టా పొందిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లులందరూ ఓటు హక్కు చేసుకోవాలని వెల్లడించారు. ఓటు హక్కు నమోదుకు రాజకీయ పార్టీల నాయకులు కూడా సహకరించాలని సూచించారు.

## సరస్వతి దేవి అవతారం మైసమ్మ తల్లి

**తల్లాడ అక్టోబర్ 16 ప్రభాతవార్త**



తల్లాడలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆరో రోజు సరస్వతి దేవి అవతారం తీర్చిదిద్దారు ఉదయం నుండి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించగా జవాజి సుబ్బారావు భారతి దంపతులు అలంకరణకు సహకరించారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వేమిశెట్టి నాగన్న దగ్గుల శ్రీనివాస్ రెడ్డి లగడపాటి నెహ్రూ మాధవిలు పాల్గొన్నారు

## అత్యవసర వేళ రక్తదానం..





**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిరుమల శ్రీనుకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూకర రాంబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎంపీ నాయక్, మాలోత్ ప్రతాప్ సింగ్ స్పందించి రక్తదాత మున్నా ద్వారా రక్తం అందేలా చర్యలు తీసుకున్నారు. యంగ్ ఇండియా రక్తదాతల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జేబీ బాలు, వీరు నాయక్, మాలోత్ బాలు, సుబ్బు, రాజేష్ రక్తదాత మున్నాను, సహకరించిన గిరిజన ఉద్యోగ సంఘం నాయకులను అభినందించారు.

### ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (ఈఎం) తిరుమల రావు పర్యటన

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16:**

మణుగూరు ఏరియాలో నూతనంగా నిర్మిస్తున్న బెల్ట్ కన్వేయర్ ప్రాజెక్టు పనులను నిర్ణీత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలు, భద్రతా నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈఎం) ఎం. తిరుమల రావు అన్నారు. ఆయన శుక్రవారం ఏరియాలో పర్యటించి, జీఎం కార్యాలయంలో అధికారులతో బొగ్గు ఉత్పత్తి, యంత్రాల నిర్వహణ, కార్మికుల భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పీకేఓసీ నుంచి కేపీసీ వాచ్పీ వరకు ఏషియన్ ఇండ్వెల్ జాయింట్ వెంచర్ సంస్థ చేపడుతున్న బెల్ట్ కన్వేయర్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంప్రదాయ పద్ధతుల కంటే ఈ వ్యవస్థ ద్వారా బొగ్గు రవాణా వేగవంతంగా, సురక్షితంగా జరగడమే కాకుండా రవాణా సమయం, ఖర్చు తగ్గి ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందన్నారు. తర్వాత ఫ్యాబ్రికేషన్ యార్డును సందర్శించి సాంకేతిక పరికరాల తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీఎం దుర్గం రామచందర్, జీఎం (సివిల్)సతీశ్ బాబు, జీఎం (సీహెచ్పీ) కే. శ్రీనివాసులు, ఇంజినీర్ వి. మధన్ నాయక్, పాల్గొన్నారు.

## భవాని యూత్ అసోసియేషన్ మహా అన్నదానం
## సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు.
## అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 16:**

శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మొండికుంట రాజీవ్ స్ట్రీట్‌లోని భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో మహా అన్నదానం ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయ పరిసరాల్లో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతీ దేవిగా దర్శనమివ్వడం భక్తులకు ఎంతో ఆనందాన్ని చ్చిందన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మూకమామిడిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు !




## మహిళలతో కలిసి నృత్యాలు చేసిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

**ములకలపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):**

మండలంలోని మూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని సాయిరాంపురం, గుట్టగూడెం, పాత మూకమామిడి, మొగరాలగుప్ప గ్రామాలకు చెందిన మహిళలు బతుకమ్మ సంబరాలను అంబరాన్నంటేలా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ



పండుగ మహిళల ఐక్యతకు, సోదరభావానికి నిదర్శనమని, ప్రకృతిని పూజించే గొప్ప పండుగగా దీనికి ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. ఆడపడుచులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గౌరమ్మను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని మహిళలంతా కలిసికట్టుగా ఇలాంటి పండుగలను జరుపుకోవడం అభినందనీయమని, గ్రామంలో మహిళల సంక్షేమానికి, సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఆటపాటలతో సందడి.. గ్రామంలోని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటం ఆడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు సున్నం భద్రమ్మతో పాటు కుమారి, రమాదేవి, వరలక్ష్మి, భవాని, కమల, సున్నం ధమావతి, ఊకె చిట్టెమ్మ, మీడియం లలిత, చిలకమ్మ, స్వరూప, భద్రమ్మ, జయ, చిట్టెమ్మ, పాపమ్మ, రాజమ్మ, వెంకటమ్మ, నాగమణి, లక్ష్మి తదితర మహిళలు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు వీరస్వామి, మెచ్చా నాగేష్, పదం పాపారావు, సున్నం రాజులు, కొండ్రు శ్రీను, ఊకె రమేష్, సున్నం భాను తదితరులు హాజరయ్యారు.

# శ్రీ మహా సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన స్వర్ణ దుర్గమ్మ

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

## భక్తులతో కిటకిటలాడిన ఆలయం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ స్వర్ణ దుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీ మహా సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం మంగళవాయిద్యాలు, తీర్థపు బిందె, నిత్యార్చనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి పంచామృత స్నపనం, పీఠార్చన, విశేష హోమం, చండీ హోమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి కుంకుమార్చన, శ్రీచక్ర నవావరణార్చన, మహాలక్ష్మి, దుర్గా, చండీ సప్తశతీ పారాయణం, పీఠపూజ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. విద్యలకు అధిదేవతగా పూజలందుకునే శ్రీ మహా సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు రాత్రి 8 గంటలకు భక్తులకు దర్శనమిచ్చారు. అక్షరాభ్యాసం నుంచి జీవితాంతం మానవులకు విద్యాబుద్ధులు ప్రసాదిస్తూ, జ్ఞానాన్ని అందించి ఉన్నత స్థాయికి చేర్చే తల్లిగా సరస్వతీ దేవిని భక్తులు కొలుస్తారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాత్రి 10 గంటలకు మహా హారతి అనంతరం ఆలయ కార్యక్రమాలు ముగిశాయి.

# కల్లూరు మున్సిపాలిటీలో ఘనంగా దసరా, బతుకమ్మ ఉత్సవాలు

## పాల్గొన్న కాంగ్రెస్ నేత పసుమర్తి చంద్రరావు

**కల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో దసరా నవరాత్రి, బతుకమ్మ ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు గురువారం ఆయా కాలనీలను సందర్శించి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపాలిటీలోని రామానగర్ కాలనీ, శాంతినగర్ 1, 2, 3 లలో ఏర్పాటు చేసిన బతుకమ్మ మరియు దసరా నవరాత్రి ఉత్సవ మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వాహకులు, కాలనీ కమిటీ సభ్యులు పసుమర్తి చంద్రరావును శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజలందరికీ ఆయన విజయదశమి, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ ఖమ్మంపాటి రాధా వీరస్వామి, కాంగ్రెస్ నాయకులు కుంచాల గురవయ్య, స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

## అప్రకటిత విద్యుత్ కోతలు ఎత్తివేయాలి..

## బీజేపీ కిసాన్ మోర్చా ధర్నా

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**




రైతులకు వ్యవసాయ అవసరాల కోసం 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, అప్రకటిత విద్యుత్ కోతలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజీఎన్‌పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఈ జి. రంగస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ.. లోవోల్టేజీ సమస్యలను పరిష్కరించి, విద్యుత్ అంతరాయాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రబీ పంటలు వేయవద్దంటూ సూచించే బదులు రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీతారామ ప్రాజెక్టు నీటిని భద్రాద్రి జిల్లాకు అందించాలని, పంట నష్టపరిహారం కోసం ఫసల్ బీమా అమలు చేయాలని, రైతుల బ్యాంకు రుణాలు మాఫీ చేయడంతో పాటు ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొట్టిపుల్ల దుర్గా శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, చీకటి ప్రకాష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్నతో పాటు పలువురు బీజేపీ, కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు.




# సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

## వడ్లగూడెం శివాలయంలో ప్రత్యేక పూజలు

**దమ్మపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**





మండల కేంద్రం దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ క్రమంలో 4వ రోజు అమ్మవారు భక్తులకు సరస్వతి దేవి అలంకరణలలో దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు నిర్వహించారు. సామహిక లలిత సహస్ర పారాయణం వైభవోపేతంగా జరిపారు. చిన్నారులు పూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగాఅమ్మవారిని పలువురు దర్శించుకొని పూజలు చేశారు. సాముహిక కుంకుమ పూజలోభక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సాయంత్రం బతుకమ్మ ఆటపాటలతో సందడినెలకొంది.

**వడ్లగూడెం శివాలయంలో ప్రత్యేక పూజలు :** మండల పరిధిలోని ముస్తిబండ వడ్ల గూడెం శివారులో వేంచేసియున్న శ్రీ స్వయంభు దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం ప్రాంగణం లో సరస్వతి.పూజలు ఘనంగా నిర్వహిచారు. సరస్వతి పూజలలో పాల్గొన్న బాల బాలికలు తదనంతరం అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఆధ్యాత్మిక శోభతో శ్రీ సరస్వతీ దేవి అలంకరణ

**దమ్మపేట, రూరల్ అక్టోబర్ 16 ప్రభాత వార్త :**



దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి ఆశ్రమం, దమ్మపేట మండలానికి చెందిన ప్రేమ్ సుస్థిర నాన్నగారు అమ్మవారి మహిమను వివరిస్తూ భక్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చదువుల తల్లి సరస్వతీ దేవి అనుగ్రహంతో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం పవిత్రమైన సంప్రదాయమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన హృదయం, కల్మషం లేని మాట, మంచి నడవడికను అలవర్చుకున్న వారికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. గురువుల ద్వారా నేర్చుకునే విద్య, సంస్కారం అమ్మవారి కృపగా భావించాలని తెలిపారు. వాగ్దేవి ఆశీస్సులు సకల జనులకు లభించాలని, ప్రతి ఒక్కరూ విద్య, జ్ఞానం, సంస్కారంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. అఖండ భారతదేశంలో ప్రతి ప్రాంతంలో అమ్మవారి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఆధ్యాత్మిక పండుగను వైభవంగా జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. సరస్వతీ దేవి పాదస్పర్శతో భూమాత పులకించిపోతుందని భక్తిభావాన్ని వ్యక్తం చేశారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, జ్ఞానసంపద, శుభాలు కలగాలని ప్రార్థించారు.

# పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

ఏన్కూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

:ఖమ్మం సర్కిల్ పరిధిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా వినియోగదారులకు నాణ్యమైన..నిరం తర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ శుక్రవారం మండల కేంద్రమైన ఏన్కూరు 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా పరిస్థితులను క్షేత్రస్థాయిలో సమీక్షించి..సబ్‌స్టేషన్ పనితీరును పరిశీలించారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా చర్యలు :ప్రస్తుత విద్యుత్ వినియోగ అవసరాలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సీఎండీ సూచించారు. పెరుగుతున్న



విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట అ దనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యల పరిష్కారానికి ప్రాధా న్యము :విద్యుత్ సరఫరాలో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే గుర్తించి..ఆలస్యం లేకుండా పరిష్కరించాలని అ ధికారులకు ఆయన సూచించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు క్షేత్రస్థాయిలో అధికా రులు అప్రమత్తంగా ఉండాలని..సరఫరా పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన ఆదేశించా రు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి..వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఖమ్మం ఎస్ఈ శ్రీని వాస చారి, వైరా డీఈ రమేష్, డీఈ కిరణ్ చక్రవర్తి, తిమ్మారావుపేట ఏడీఈ మహమ్మద్ యాసీన్, ఏన్కూరు ఏఈ ముడితే ఉమాకాంత్‌తో పాటు విద్యుత్ కాంట్రాక్టర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా వేపకాయల బతుకమ్మ వేడుకలు

కారేపల్లి, అక్టోబర్ 16: ప్రభాత వార్త





సింగరేణి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో బి. పద్మ ఆధ్వర్యంలో వేపకాయల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామపంచాయతీలకు చెందిన మహిళా కార్యదర్శులు ఈ వేడుకల్లో పాల్గొని బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహంగా నిర్వహించారు.

## విద్యుత్ వైరు తెగిపడి పాడి గేదె మృతి

కారేపల్లి, అక్టోబర్ 16: ప్రభాతవార్త



విద్యుత్ వైరు తెగిపడి పంట పొలంలో మేత మేస్తున్న పాడి గేదె మృతి చెందిన ఘటన కారేపల్లి మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన భాగం వెంకటేశ్వర్లు తన పాడి గేదెలను పంట పొలంలో మేపుతుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో విద్యుత్ వైరు తెగి కిందపడింది. దీంతో మేత మేస్తున్న గేదెకు విద్యుత్ వైరు తగలడంతో ఒక పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్ష రూపాయలు విలువచేసే గేదె మృతితో రైతుకు ఆర్థికంగా నష్టం వాటిల్లింది. పాడి గేదెపై ఆధారపడి జీవనం సాగిస్తున్న బాధిత రైతును ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు ఆదుకోవాలని, మృతి చెందిన గేదెకు తగిన పరిహారం అందించి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యుత్ లైన్లను తనిఖీ చేసి, తెగిపోయే ప్రమాదం ఉన్న వైర్లకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి

కారేపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త

గ్రామపంచాయతీకి ఆదాయ వనరులు అందించే ఇంటి పన్నులను ప్రతి ఒక్కరూ చెల్లించాలని రా ఒజి తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని రావోయి తండా పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇంటి పన్నుల చెల్లింపు పై సమీక్ష నిర్వహించారు. పలువురు గ్రామస్తులు ఇంటి పన్ను బకాయిలను చెల్లించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత సంవత్సరం, లాగా ఈ సంవత్సరం, అందరూ తప్పనిసరిగా, ఇంటి పన్నులు చెల్లించి, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం 202627 సంవత్సరానికి సంబంధించి, అందరూ పనులు చెల్లించాలని తెలిపారు. పంచాయతీలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రహదారుల పక్కన చెత్త చెదరం వేయవద్దని పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు తడి పొడి చెత్తని వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమీగౌడ్ ను సన్మానించిన వీరన్న.

కారేపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త



కేసముద్రం మండలానికి చెందిన మిత్రుడు సమీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సమీ గౌడ్ ను తన నివాసంలో శుక్రవారం కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియ మితు లైనందుకు సింగరేణి మండల నాయకులు అజ్మీరా వీరన్న. శాలువా కప్పి సన్మానించారు వీరన్న మాట్లాడుతూ సమీ గౌడ్ చిన్న తనం నుండే అనేక సేవా కార్యక్రమాలు చేస్తు ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. పేదవాళ్ల కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి అని, భవిష్యత్తులో ఎన్నో పదవులను అనుభవించాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో నాయకులు భూక్య రాంకిషోర్ ఉన్నారు.

## గిరిజన గళం..తండాలో నిద్ర

సేవాలాల్ సేన ముమ్మరంగా ఏర్పాట్లు.

ఏన్కూరు, అక్టోబర్ 16, ప్రభాత వార్త :

జిల్లాలో గిరిజనుల సమస్యలను తెలుసుకుని..వాటి పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో సేవాలాల్ సే న ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న గిరిజన గళం..తండాలో నిద్ర కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. . సేవాలాల్ సేన నాయకులు జిల్లాలోని పలు తండాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి..కార్యక్రమ నిర్వహణకు అనువైన స్థలాలను పరిశీలించారు. తండాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమం.. వారి సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు నాయకులు తెలిపారు. రాత్రి వేళ తండాల్లోనే బస చేస్తూ గిరిజనుల జీవన పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు వారి సమస్యలు..ఇబ్బందులు..అవసరాలను స్వయంగా అడిగి తెలుసుకోను న్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో గిరి జనుల సమస్యలను గుర్తించి..వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పరిశీలనలో సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్య నరసింహా నాయక్..జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వినోద్ కుమార్ రాథోడ్.. సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర అధ్యక్షులు భూక్య బాబూలాల్ నాయక్ పాల్గొన్నారు.

## ఏన్కూరు నాచారం మధ్య ఫోర్‌వే రోడ్డు నిర్మాణానికి రేపు శంకుస్థాపన



ఏన్కూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :

ఏన్కూరు నుంచి రేపల్లెవాడ..నాచారం గ్రామాల మీదుగా వీరభద్ర స్వామి గుట్టపై వెలసిన శ్రీశ్రీశ్రీ అద్భుత వెంకటేశ్వ ర స్వామి దేవాలయం వరకు చేపట్టనున్న ఫోర్‌వే రోడ్డు నిర్మాణానికి ఈ నెల 18వ తేదీన ఆదివారం శంకుస్థాపన కా ర్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో శుక్రవారం నియోజ కవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఏర్పాట్లను పరిశీలించారు. నాచారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవా లయం స మీపంలో నిర్మిస్తున్న సభా వేదికను పరిశీలించి..అధికారులకు..నాయకులకు పలు సూచనలు చేశారు. సుమారు రూ. 43 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణానికి జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క..రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు ఎమ్మె ల్యే తెలిపారు. అనంతరం ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్..సభకు పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి శంకుస్థాప న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర రావు, ఏఎంసీ అధ్యక్షుడు వేముల కృష్ణ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరామ్ నాయక్, జిల్లా నాయ కులు గుత్తా వెంకటేశ్వరరావు, తంబళ్ల సామేలు, ముక్తి వెంకటేశ్వర్లు, మేడా ధర్మారావు, మండల యువ జన అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, ఓబీసీ అధ్యక్షుడు మొగిలి నాగరాజు, పంతగాని నరేష్, నల్లమల శివకుమా ర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాచారం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి అవతారంతో దర్శనం

మహిళల కుంకుమ పూజ, విద్యార్థులకు అక్షరాభ్యాసం

సాంప్రదాయబద్ధంగా సరస్వతీ పూజ

కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కామేపల్లిలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ, రోజు శుక్రవారం దుర్గామాత సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా కామేపల్లి ఎంపీ సెంటర్ మందిరంలో మహిళలు, విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన తోపాటు హోమంలో పాల్గొన్నారు. అదే విధంగా గురు హరి హర క్షేత్రం, రామకృష్ణా పురం లోని సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయాల్లో కుంకుమ పూజలు, విద్యా భ్యాసం నిర్వహించారు. భవాని మాత దీక్షాపరులు భక్తుల సందడితో గ్రామాల లో ఆధ్యాత్మిక వాతావరణ నెలకొన్నది.

## సరస్వతీ దేవి అలంకారంలో దుర్గామాత దర్శనం



కారేపల్లి, అక్టోబర్ 16: ప్రభాతవార్త

సింగరేణి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో శుక్రవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ లింగం బంజరలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. దుర్గామాత మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహక కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో బతుకమ్మ సంబరాలు

**మహిళలతో ఆడి పాడిన**

**ఎమ్మెల్యే డాక్టర్ మట్ట**





సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జేవిఆర్ డిగ్రీ కళాశాలలో దేవీ నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాషా, కమిషనర్ కె నరసింహం, ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలు కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరుకాగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద హాజరై మహిళలతో కలిసి ఆడి పాడారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ బతుకమ్మ వేడుకల్లో నిలువెత్తు బతుకమ్మను ఏర్పాటు చేసి మహిళలు వివిధ రకాల పూలతో తీసుకువచ్చిన బతుకమ్మలను చుట్టూ ఏర్పాటు చేసి మహిళలు పెద్ద ఎత్తున చేరి బతుకమ్మ, బతుకమ్మ, ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో, తదితర పాటలతో ఆ ప్రాంతం మహిళలు ఆడిపాడుతుంటే మారుమోగింది. దసరా పండుగ సందర్భంగా ముందుగా అందరికీ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయాన ంద్ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి భవిశెట్టి సత్యవతి, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామెర రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాది చెన్నారావు, కౌన్సిలర్స్ తోట సుజలా రాణి, వీరివాడ అపర్ణ నాగభూషణం, మట్ట దేవజ్యోతి, ఉప్పు నాగమణి, తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, మురళి రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్లు ,టీచర్లు, డ్వాక్రా మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




## రాజా శ్యామల యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త



సత్తుపల్లి పట్టణంలోని పెద్ద వంతెన సమీపంలో శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం వద్ద శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఆలయ అర్చకులు తేరాల సుబ్రహ్మణ్యం శాస్త్రి, ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న శత చండి సహిత నవదుర్గ వన దుర్గ మహాయాగం కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం రాత్రి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకి ఆలయ అర్చకులు తేరాల సుబ్రహ్మణ్యం శాస్త్రి, తేరాలవాణీలు సాదరంగా ఆలయ మర్యాదలతో పూలమాలలతో స్వాగతం పలికి మహా యాగం వద్ద ఎమ్మెల్యేతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈనెల 11వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ శత చండీ సహిత నవదుర్గ వనదుర్గ మహాయాగం ఈనెల 20వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టినట్లు అర్చకులు సుబ్రమణ్యం శాస్త్రి తెలిపారు. అమ్మవారి దివ్య అనుగ్రహంతో లోక క్షేమం సర్వేజనా శ్రేయస్సు కోసం నిర్వహించబడుతున్న ఈ పవిత్ర శత చండి సహిత నవదుర్గ వన దుర్గ మహాయాగం లో భక్తులు పెద్ద ఎత్తున హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని సుబ్రహ్మణ్యం శాస్త్రి కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తోట సుజల రాణి, దొడ్డ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రేపుజేవియర్ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల సన్నాహక సమావేశం

సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త



సత్తుపల్లి ప్రభుత్వ జలగం వెంగళరావు డిగ్రీ కళాశాల ప్రారంభించి50సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి అయిన సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకోవాలని పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అధ్యక్షతన క్యాంప్ కార్యాలయంలోశుక్రవారం పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ నెలలో కాలేజీ స్వర్ణోత్సవాలను అత్యంత వైభవంగాజరుపుకోవడానికి పూర్వ విద్యార్థిని విద్యార్థులతో సన్నాహక సమావేశాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు జేవియర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు ఈ సమావేశానికి పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థులు హాజరై స్వర్ణోత్సవ వేడుకలు దిగ్విజయంగా జరుపుకోవడానికి వారు సలహాలు సూచనలు ఇవ్వాలని డాక్టర్ దయానంద్ విజయకుమార్ కోరారు. దార కృష్ణారావు, నరసింహారెడ్డి, దొడ్డ కృష్ణయ్య , ఫయాజ్ అలీ, ఉడతనేని అప్పారావు, మహమ్మద్ కమల్ పాషా,జివి రమణ, బాల నాగేశ్వరరావు, వెంకటరామిరెడ్డి, మొరిశెట్టి సాంబశివరావు, మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుళాయి నీటిని వృధా చేస్తే డమ్మీ లు వేస్తాం

**కమిషనర్**

కల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ఎల్ ని నో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో కల్లూరు మున్సిపాలిటీలో ప్రజలందరూ నీటిని పొదుపుగా వినియోగించు కోవాలని మున్సిపాలిటీ కమిషనర్ జి సాయి కృష్ణారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని గృహాలకు ట్యాప్ కనెక్షన్ల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటిని ప్రజలు అవసరమైన మేరకే వినియోగించుకోవాలని నీటిని వృధా చేయకుండా ప్రతి నీటి బొట్టును విలువైనదిగా భావించి బాధ్యతగా ఉండాలని కోరారు. ట్యాప్ కలెక్షన్ల ద్వారా నీటిని వృధా చేస్తే పర్యవేక్షణలో దొరికితే చర్యలు తప్పవని హెచ్చరించారు ఎవరైనా ఎలాంటి వారినైనా వదిలేది లేదని వివరించారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన ఏరియా ఉపాధ్యక్షుడు,ఓసి మేనేజర్

సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త



సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఐఎన్టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, ఓసి ప్రాజెక్టు మేనేజర్ బుడగం రామకృష్ణ లు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేకపూజలునిర్వహించారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావుమాట్లాడుతూ, దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లవేళలా ఉండాలని, కార్మికులు, వారి కుటుంబ సభ్యులతోపాటుప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. సింగరేణి కార్మికులందరినీ అమ్మవారు చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషాలు నిండాలని ఆకాంక్షి ంచారు.అనంతరం అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన సహపంక్తి భోజన కార్యక్రమంలో కోటేశ్వరరావు పాల్గొని నాయకులు, కార్మికులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ బుడిగం రామకృష్ణ, ఓసి ఫిట్ సెక్రటరీ షణ్ముఖ చారి, దేవదాస్,బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, అసిస్టెంట్ సెక్రటరీ కేదం కోటేశ్వరరావు, జగదీష్, అరుణ్, సంతోష్, నాగేంద్ర, వినోద్, వెంకటేశ్వర్లు, అధిరెడ్డి వెంకటేశ్వర్లు, కొంటూ సుధాకర్, రఫూఫ్, భాస్కర్, దొంతమళ్ల శ్రీను, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు.....కిష్టారం ఉపరితల గనిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి సన్నిధిలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సత్తుపల్లి ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ తో పాటు ఉపాధ్యక్షులు దారా భీమయ్య ,సహాయ కార్యదర్శి పి సూర్యప్రకాష్, భరణి, జేవిఆర్ఓసి పిట్ కార్యదర్శి జి నరసింహారావు, కిష్టారం ఓసి పిట్ కార్యదర్శి ఏ కిషోర్ కుమార్, టి ఉపేంద్ర చారి, జి బాలసుబ్రహ్మణ్యం రవి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా ఆసుపత్రి రోగులకు అన్నదానం చేసిన ఐ డి సి చైర్మన్

సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త

సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ లోని రోగులకుశ్రీ రంగనాథ స్వామి ఆశ్రమం అండ్ ట్రస్ట్ షిర్డీ సాయిబాబా మందిరం, ముష్టిబండ వారి ఆధ్వర్యంలో, మాజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు చేతుల మీదుగా శుక్రవారం అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు, వారి సహాయకులకు ఆహారం అందించిసేవాభావాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్నవారికి, అవసరమైన వారికి అండగా నిలుస్తూఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మొవ్వవిజయబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ సురేష్ నారాయణ, వైద్యులు డాక్టర్ వసుమతి దేవి, డాక్టర్ ఖాసిం ,డాక్టర్ సాత్విక్ , వైద్యసిబ్బంది,ట్రస్ట్ సభ్యులు, పాల్గొన్నారు.



## అధిక సాంద్రత పత్తి సాగు విధానం పై రైతులకు అవగాహన





**కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం మద్దులపల్లి రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శుక్రవారం శిక్షణను ఇచ్చా రు.సహజ వ్యవసాయం, కషాయాల తయారీ,విని యోగం,అధిక సాంద్రత పత్తి సాగు విదానం పై అవగాహ న కల్పించారు.అదే విధంగా భూసార పరిరక్షణ, నిర్వహ ణ,ఎల్‌నినో పరిస్థితుల్లో రబీ పంటల సాగు పై అవగాహ న కల్పించి చైతన్య పరచా రు.నీరు ఎక్కువగా అవస రం ఉండే పంటలు వరి, మొక్కజొన్న పంటలను వేయకూడదని,ఆరుతడి పంటలైన అపరాలు,నూనె గింజ పంటలు ,సజ్జలు, జొన్నలు వేసుకోవాలని కోరారు.ఈ రైతు శిక్షణ కార్యక్రమంలో మద్దులపల్లి సర్పంచ్ పి.నాగమణి, ఎఫ్ టి సి ఏవో లు ఇంటూరి భాస్కర్, శరత్ బాబు, కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవే త్త పావని, స్థానిక ఏవో బి. తారా దేవి, బి టి యం ఆనంద రావు,నేచురల్ ఫార్మింగ్ ఏ ఈ ఓ లు బి. ఆర్.సి దాసరి అరుణ,నా చురల్ ఫార్మింగ్ వాలంటరీ జస్వంత్,రైతులు సామ మోహన్ రెడ్డి,గట్టికొప్పుల నారాయణరెడ్డి,అంబటి శ్రీనివాస్ రెడ్డి,బోయినపల్లి అశోక్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,కాట్రాల రాంబాబు,మ న్నెని వెంకటేశ్వర్లు,కర్లపాటి రాజు తదితరులు పాల్గొన్నా రు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి..: సీఎండి వరుణ్ రెడ్డి



**కొణిజర్ల అక్టోబర్ 15 ప్రభాత వార్త:**

విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని తెలంగాణ నార్తరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్పీడీసీఎల్ ) సీఎండి కర్ణాటి వరుణ్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. మండల పరిధిలోని పెద్దగోపతిలో 220/33/32 విద్యుత్ సబ్ స్టేషన్ ను శుక్రవారం ఆయన సందర్శించారు. సబ్ స్టేషన్ లో సిబ్బంది పనితీరు ,విద్యత్ సరఫరాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న డిమాండ్ కనుగుణంగా అంతరాయం లేకుండా నిరంతరాయంగా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా చేస్తున్నట్లు తెలిపారు. సరఫరాను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎల్ నీనో ప్రభావంతో వ్యవసాయానికి పెరుగుతున్న డిమాండ్ ఆనుగుణంగా సాంకేతిక లోపాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సమస్యను గుర్తించిన వెంటనే పరిష్కరించి వినియోగదారులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫానందించాలన్నారు. ఖమ్మం ఎస్ఈ శ్రీనివాస్ చారి డిఈఈ, ఏఈఈలు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి

**కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

రైతులు యాసంగి సీజన్‌లో వరి,మొక్కజొన్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికా రి బి.తారా దేవి కోరారు. కామేపల్లి మండలం మద్దులపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో శుక్రవారం ఆరుతడి పంటల సాగుపై నిర్వహించి న అవగాహన కార్యక్రమం లో ఏవో తారా దేవి రైతుల కు పలు సూచనలు చేశారు. ప్రత్యామ్నాయ పంటలు పెసర, మినుములు,ఇతర అనుకూల పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. తక్కువ నీటి వినియోగంతో పంటల సాగు,పంటల మా ర్పిడి ద్వారా నేల సారవంత త పెంపు ఉంటుందన్నారు. సాగు ఖర్చులు తగ్గించుకోవ డం,వ్యవసాయంలో స్థిర మైన ఆదాయం పొందవ చ్చును అన్నారు.వ్యవసా య శాఖ అధికారుల సూచ నలు పాటిస్తూ,యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల సా గుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు సామ మోహన్ రెడ్డి,గట్టికొప్పుల నారాయణ రెడ్డి,అంబటి శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి అశోక్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,కాట్రాల రాంబాబు,మన్నెని వెంకటే శ్వర్లు,కర్లపాటి రాజు, ఏ ఈ ఓ లు శ్రీకాంత్,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



**నేలకొండపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

ఐకేపీ ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు బతుకమ్మ ఎత్తుకుని ఆటా, పాటలతో సందడి చేశారు. మహిళలు సంప్రదాయ బద్దంగా బతుకమ్మలను పేర్చి ఆటా, పాటలతో కోలాహాలంగా సంబరాలను జరుపుకున్నారు. ఐకేపీ కార్యాలయం వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో బతుకమ్మ సంబురం అంత్యంత వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, ఐకేపీ సీసీ లు పెద్దపాక వెంకటేశ్వర్లు, పెరుగు మల్లయ్య. బీడీఎస్పీ లు మల్లెబోయిన పుష్ప, కట్టెకోల లావణ్య, పురందేశ్వరీ, కే.కరుణ. గ్రామదీపికలు గుత్తికొండ రాణి, బాజా వనజ, చిట్టా సుధారాణి, శ్రీలక్ష్మి. కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన కే. సతీష్

**కూసుమంచి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త ) :**



కూసుమంచి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కే సతీష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐటి కోర్ టీం నుంచి నూతన ఎస్సై బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు విధులు నిర్వర్తించిన ఎస్సై నాగరాజు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధి కల్లూరు స్టేషన్ కు బదిలీ కాగా ఆయనకు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణ ప్రక్రియ అన్నారు. ఎక్కడైతే విధులు నిర్వర్తిస్తామో అక్కడి సమాజ మన్ననలు పొందడం లోనే ఉద్యోగి బాధ్యత యుతమైన సేవలకు అర్థం ఉంటుందన్నారు. ఇంతకాలం సహకరించిన కూసుమంచి మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై సతీష్ మాట్లాడుతూ మండల ప్రజలకు బాధ్యతాయుతమైన సేవలు అందించడమే కర్తవ్యం గా పని చేస్తానని భరోసా ఇచ్చారు. అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారుల సూచన మేరకు ఉక్కు పాదం మోపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాయం లేని విద్యుత్ సరఫరాయే లక్ష్యం. ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి





**కూసుమంచి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త ) :**

కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఖమ్మం పర్యటనలో భాగంగా కూసుమంచి 33 కెవి సబ్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందిని



ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు, గృహ వినియోగదారులకు, చిన్న, పెద్ద తరహా పరిశ్రమలకు సంబంధించి ఎక్కడ విద్యుత్ అంతరాయం జరగకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కూసుమంచి సబ్ స్టేషన్ లో జరుగుతున్న 5 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫారం నుండి 8 ఎం వి ఏ ట్రాన్స్ఫార్మర్ కన్వర్షన్ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సూపరింటిండెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, ట్రాన్స్కో ఎస్సీ రాంబాబు, ఖమ్మం రూరల్ డి ఈ సిహెచ్ నాగేశ్వరావు, కూసుమంచి ఏడిఈ వెంకట్, సిబ్బంది పాల్గొన్నారు.




## యాసంగిలో ఆరుతడి పంటలే సాగు చేయాలి

**నేలకొండపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



యాసంగిలో ఆరుతడి పంటలనే సాగు చేయాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజేష్ వెల్లడించారు. శుక్రవారం ముజ్జుగూడెం, భైరవునిపల్లి గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సులలో వ్యవసాయ సహాయ సంచాలకులు రాజేష్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వలన జరిగే నష్టాలను వివరించారు. ప్రస్తుత యాసంగి లో వరి వేయకుండా ఆరుతడి పంటలను సాగు చేయాల్సిందేనన్నారు. వరి పంటలు వేయవద్దని సూచించారు. ప్రత్యామ్నయ పంటలను సాగు చేయటం వలన రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రస్తుత ఎల్నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులలో వరికి బదులుగా రైతులు ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకుని ఆరుతడి పంటల పై దృష్టి సారించాలని చెప్పారు. పంటల మార్పిడి చాలా అవసరం అన్నారు. ప్రతీ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో లు శివకృష్ణ, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రైతు ప్రతినిధులు వేగినాటి లక్ష్మినర్సయ్య, ఉండమోదుగుల శ్రీనివాసరావు, మల్లెబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రైతు జలసిరి పధకం ను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



ప్రతీ రైతు జలసిరి పధకం ను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య వెల్లడించారు. శుక్రవారం మండ్రాజుపల్లి గ్రామం లో పంట కుంటలను ఆయన పరిశీలించారు. రైతులకు, కూలీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యం.యర్రయ్య మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో నీటి నిల్వల కోరతను అధిగమించేందుకు పంట కుంటలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రైతులు వీబీజీ రాంజీ పధకం ను వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. జలసిరి ద్వారా పంట కుంటలను ప్రతీ రైతు తవ్వించుకోవాలని సూచించారు. పని అడిగిన ప్రతీ ఒక్కరికి పని కల్పించే విధంగా కార్యచరణ ను రూపొందించామని పేర్కొన్నారు. ఎల్నినో ను తట్టుకునే విధంగా పంట కుంటలతో పాటు ప్రతీ ఇంట్లో ఇంకుడు గుంతలు తీయించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఈజీఎస్ ఏపీవో అమ్మజాన్, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ తరలింపు వాహనాన్ని అడ్డుకొని.. గోశాలకు తరలించిన స్థానిక యువకులు

**కారేపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త**

రైతుల ముసుగులో.. కొంతమంది వ్యక్తులు గోవులను వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా.. స్థానిక యువకులు వాహనాన్ని వెంబడించి అడ్డుకున్న ఘటన కారేపల్లి ఇల్లందు ప్రధాన రహదారిలోని సోలార్ ప్లాంట్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఖమ్మం ప్రాంతం నుంచి డీసీఎం వాహనంలో సుమారు 15 గోవులను, ఇల్లందు, మహబూబాబాద్ వైపు కొంతమంది వ్యక్తులు తరలిస్తుండగా. . గమనించిన కారేపల్లి యువకులు వాహనాన్ని వెంబడించి, సోలార్ ప్లాంట్ వద్ద అటకాయించారు. ఇల్లందు గో సంరక్షణ సమితి సభ్యులు, కారేపల్లి విశ్వహిందూ పరిషత్తు సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని. . గోవులను తరలిస్తున్న వ్యక్తులను నిడదీశారు.

# ఖమ్మం బడులకు మహర్దశ

**వర్సిటీకి కొత్త దిశ**

**ప్రభుత్వ పాఠశాలల్లో నూతన భవనాలు, మరమ్మతులకు రూ.10.12 కోట్లు ఇవ్వండి**

**ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి త్వరగా రెగ్యులర్ వీసీని నియమించాలి**

**విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణాకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి**



**ఖమ్మం అక్టోబరు 16, ప్రభాత వార్త:** ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడం, విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడమే లక్ష ్యంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం సచివాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణాతో మంత్రి సమావేశమయ్యారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో నూతన భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.10.12 కోట్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే కొత్తగూడెంలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి రెగ్యులర్ ఉపకులపతిని (వీసీ) త్వరితగతిన నియమించడంతో పాటు, విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### బడులకు భరోసా.. విద్యార్థులకు మెరుగైన వసతులు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరతను అధిగమించి, విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణం కల్పించాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండలాల పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో అభివృద్ధి పనుల కోసం రూ.10.12 కోట్లు కేటాయించాలని కోరారు. నూతన భవనాల నిర్మాణం, మరమ్మతులు, అవసరమైన విద్యా సదుపాయాల కల్పనతో పాటు డిజిటల్, ఇతర బోధనా పరికరాలను సమకూర్చడం ద్వారా ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు.

ఈ పాఠశాలల్లో అధికశాతం బలహీనవర్గాలు, వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తే విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పెరుగుతుందని, ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా సర్కారీ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. అందుబాటులో ఉన్న నిధుల వనరుల ద్వారా ప్రతిపాదిత మొత్తాన్ని మంజూరు చేసి, పనులను ప్రాధాన్యంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

### 16 పాఠశాలలు.. 2,988 మంది విద్యార్థులకు ప్రయోజనం

ఖమ్మం అర్బన్ పరిధిలోని ఎనిమిది, రఘునాథపాలెం మండలంలోని మరో ఎనిమిది పాఠశాలలు కలిపి మొత్తం 16 బడులను అభివృద్ధి ప్రతిపాదనల్లో చేర్చారు. వీటిలో 2,988 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల మెరుగుదల, విద్యా పరికరాల ఏర్పాటు తదితర పనులకు అంచనాలు రూపొందించారు.

### ఖమ్మం అర్బన్ పరిధిలో

ఎన్ఎస్సీ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పాండురంగాపురం జడ్పీ ఉన్నత పాఠశాల, రాజేంద్రనగర్ ఉన్నత పాఠశాల, జి.ఖమ్మం ఉన్నత పాఠశాల, బాలాజీనగర్ జడ్పీ ఉన్నత పాఠశాల, కుచవల్లి ప్రాథమిక పాఠశాల, బాలాపేట (వైఎస్సార్ కాలనీ) ఎంపీపీఎస్, రాజకవీధి ప్రాథమిక పాఠశాల ఉన్నాయి.

### రఘునాథపాలెం మండలంలో

వి.వెంకటాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల, ఏర్లపూడి, వి.వెంకటాయపాలెం ఎంపీపీఎస్, పువ్వాడనగర్ ఎంపీపీఎస్, పాపటపల్లి, మంచుకొండ, కోయచలక, చిమ్మపూడి పాఠశాలలు ఉన్నాయి.

ఈ ప్రతిపాదనలకు నిధులు మంజూరైతే ఆయా పాఠశాలల్లో వసతుల మెరుగుదలకు మార్గం సుగమం కానుంది. విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ విద్యాసంస్థలపై నమ్మకం మరింత పెరిగే అవకాశం ఉంది.

### వర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించాలి

కొత్తగూడెంలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయ అభివృద్ధి, సజావైన నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. విశ్వవిద్యాలయానికి రెగ్యులర్ ఉపకులపతిని త్వరగా నియమించాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణాకు విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయ పరిపాలన మరింత సమర్థవంతంగా సాగడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు పూర్తిస్థాయి నాయకత్వం అవసరమని పేర్కొన్నారు.

ఎర్త్ సైన్సెస్ రంగంలో విద్య, పరిశోధనలకు ప్రాధాన్యం కల్పించడంతో పాటు, విశ్వవిద్యాలయాన్ని ఉన్నత ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. భూ విజ్ఞాన శాస్త్రాలు, ఖనిజ వనరుల అన్వేషణ, పర్యావరణ అధ్యయనాలు వంటి అంశాల్లో పరిశోధనలకు ఈ విశ్వవిద్యాలయం ఉపయోగపడే అవకాశం ఉందని, అందుకు అవసరమైన విద్యా, పరిశోధనా వాతావరణాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వివరించారు.

విశ్వవిద్యాలయంలో పరిపాలనాపరమైన సమస్యలు, కనీస మౌలిక సదుపాయాల కొరత, ఉద్యోగులకు సంబంధించిన అంశాల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు. సంస్థ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు అవసరమైన వసతులను మెరుగుపరచడంతో పాటు, ఉద్యోగుల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రెగ్యులర్ వీసీ నియామకంతో పరిపాలనా నిర్ణయాలు వేగవంతమై, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయ నాన్‌టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సెప్టెంబరు 17న సమర్పించిన వినతిపత్రాన్ని కూడా మంత్రి సంబంధిత లేఖకు జత చేశారు. అందులో ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రెగ్యులర్ వీసీ నియామకంతో పాటు పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేయడం, అవసరమైన వసతులు కల్పించడం ద్వారా విశ్వవిద్యాలయం అభివృద్ధికి దోహదపడాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల నుంచి ఉన్నత విద్యాసంస్థల పరిపాలన బలోపేతం వరకు విద్యారంగానికి సంబంధించిన కీలక అంశాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలకు నిధుల మంజూరు, విశ్వవిద్యాలయానికి రెగ్యులర్ వీసీ నియామకం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.

# పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌పై ముందస్తు చర్యలు

**జూలూరుపాడు 400 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని పరిశీలించిన టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 16 :** రానున్న రోజుల్లో పెరగనున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టి వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జూలూరుపాడు మండలంలోని 400 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ పనితీరు, ప్రస్తుత డిమాండ్‌కు అనుగుణంగా ఉన్న సరఫరా సామర్థ్యం, రానున్న సీజన్‌లో పెరిగే విద్యుత్ లోడ్‌ను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలను అధికారులతో సమీక్షించారు. విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలను ముందుగానే అంచనా వేసి, ఎక్కడా సరఫరాకు అంతరాయం కలగకుండా పటిష్టమైన ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. విద్యుత్ వ్యవస్థలో కీలకమైన ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర సాంకేతిక పరికరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. పరికరాల్లో సాంకేతిక లోపాలు తలెత్తే అవకాశాలను ముందుగానే గుర్తించి, వాటికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అధికారులు-సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి సమస్యలు తలెత్తిన అనంతరం స్పందించడం కంటే ముందుగానే వాటిని గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించవచ్చని సీఎండీ పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం ఎస్ఈ జి మహేందర్, డీఈ కొత్తగూడెం తదితర అధికారులు పాల్గొన్నారు.



# 92 క్వార్టర్లు.. 299 మంది పోటీ!

**సింగరేణిలో నివాసాల కేటాయింపునకు కౌన్సెలింగ్**

**కొత్తగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** సింగరేణి ఉద్యోగులకు నివాస వసతి కల్పించే దిశగా సంస్థ యాజమాన్యం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయ పరిధిలోని బర్మాక్యాంప్‌లో నూతనంగా నిర్మించిన ఎంసీ, ఎండీ టైప్ క్వార్టర్ల కేటాయింపునకు శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తం 92 క్వార్టర్ల కోసం 299 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవడంతో కేటాయింపుల ప్రక్రియకు ప్రాధాన్యత ఏర్పడింది. వీటిలో 50 ఎంసీ, 42 ఎండీ టైప్ క్వార్టర్లు ఉన్నాయి. ఉద్యోగుల అర్హతలు, కేటగిరీలు, హోదాలను పరిగణనలోకి తీసుకుని కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్ల కేటాయింపు చేపట్టారు. సింగరేణి ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డీవైపీఎం కే. సునీల్ కుమార్, డీవైఎఫ్ఎం సంధ్యారాణి, ఎంటీ (సివిల్) సాయి కిరణ్, జూనియర్ అసిస్టెంట్ ఎం. మోనికతో పాటు కార్యాలయ సిబ్బంది, భద్రతా సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు. ఉద్యోగులకు పారదర్శక విధానంలో క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు సంస్థ యాజమాన్యం వెల్లడించింది.

# పువ్వాడ ఉదయ నగర్ లో పేదల భూములను కొల్లగొడుతూ సీపీఐ(ఎం)పై నిందలా?

**కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్ర ఖండన**

**అధికార పార్టీ నేతల భూకబ్జాల పై ఆధారాలు అందించడానికి మేము సిద్ధం..**

**విచారణకు సిద్ధమా...?**



**రఘునాథపాలెం, ప్రభాతవార్త అక్టోబర్ 16:**

పువ్వాడ నగర్‌లో భూముల వివాదంపై వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీపీఐ(ఎం)పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని సీపీఐ(ఎం) నాయకులు తీవ్రంగా ఖండించారు. భూ వ్యవహారాల్లో కాంగ్రెస్ నాయకుల పాత్రపై ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, వాటిపై సమాధానం చెప్పకుండా ప్రజల పక్షాన నిలబడే సీపీఐ(ఎం)పై మరియు ప్రజా సంఘాల పైన నిందలు వేయడం ఎంతవరకు సమంజసమని సీపీఎం మండల నాయకుడు కూచిపూడి నరేష్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు భద్రు నాయక్, వీరనారి మహిళా సంఘం నాయకురాలు ఉపేంద్ర భాయ్ ప్రశ్నించారు. పువ్వాడ నగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక మంత్రి ఈ భూ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. పేద ప్రజల నుంచి డబ్బులు తీసుకుని ప్లాట్లు విక్రయించినట్లు వస్తున్న ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, బాధ్యులు ఏ పార్టీకి చెందిన వారైనా సరే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అధికార పార్టీ నాయకులమని చెప్పుకునే కొందరు వందలాది స్థలాలను విక్రయించారనే ఆరోపణలపై కూడా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అన్నారు. పేద ప్రజల సమస్యలపై పోరాడుతూ, భూముల వ్యవహారంలో సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవాలను బయటపెట్టాలని కోరుతున్న సీపీఐ(ఎం)పై నిందలు వేయడం ద్వారా అసలు సమస్యను పక్కదారి పట్టించలేరని స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం చేయడం మానేసి, ప్రశ్నించే గొంతులను లక్ష ్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని పేర్కొన్నారు. ఖమ్మం నగరానికి చెందిన మంత్రి తనయుడి అనుచరులమని చెప్పుకునే వ్యక్తులు పువ్వాడ నగర్‌లో భూ కబ్జాలను మరింత తీవ్రతరం చేస్తున్నారనే ఆరోపణలపై కూడా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. నిన్న అధికార పార్టీ నాయకులు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ప్రస్తావించిన వికలాంగుడి ప్లాట్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. సదరు బాధితుడి వద్ద డబ్బులు ఎవరు తీసుకున్నారు? ఎంత తీసుకున్నారు? ప్లాట్ విక్రయానికి సంబంధించి జరిగిన లావాదేవీలు ఏమిటి? అనే అంశాలను విచారించి వాస్తవాలను వెలికితీయాలని కోరింది. బాధితుడి వద్ద డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను విచారించి, అతని డబ్బులు తిరిగి ఇప్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బాధితుడికి న్యాయం జరిగి, అతని డబ్బులు తిరిగి అందేవరకు అవసరమైతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసింది. ఇదే ప్లాట్ వ్యవహారంలో స్థానిక కాంగ్రెస్ నాయకురాలికి ఇల్లు నిర్మించుకోవాలని సూచించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల పాత్రపైనా విచారణ జరగాలని కోరింది. ఈ వ్యవహారానికి సంబంధించి సంబంధిత వ్యక్తుల మధ్య జరిగినట్లు చెబుతున్న ఫోన్ సంభాషణల రికార్డుల పై విచారణ జరపాలన్నారు. అధికార పార్టీ పేరుతో చలామణి అవుతున్న నాయకుల ప్లాట్ల విక్రయాలకు సంబంధించి, సీపీఐ(ఎం) వద్ద ఉన్న ఆధారాలను సంబంధిత అధికారులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు తెలిపారు. ఆ ఆధారాలను స్వీకరించి నిష్పక్షపాత విచారణ జరిపించడానికి అధికార పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. గతంలో ఒక రాజకీయ పార్టీతో సంబంధాలు కలిగి ఉండి, ప్రస్తుతం అధికార పార్టీ పేరుతో చలామణి అవుతూ ప్రజాప్రతినిధుల అనుచరులుగా చెప్పుకుంటున్న వ్యక్తుల భూ వ్యవహారాలపైనా విచారణ జరగాలని కోరారు. ఆయా వ్యక్తులపై వస్తున్న ఆరోపణలు నిజమో కాదో అధికారులు తేల్చాలని, అక్రమాలు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పువ్వాడ నగర్‌లో చేపట్టిన సర్వేను సీపీఐ(ఎం) స్వాగతించిందని, అధికారులకు సహకరిస్తోందని నాయకులు తెలిపారు. సర్వే పూర్తికాకముందే రాజకీయ జోక్యాలు చేయడం, అధికారులపై ఒత్తిళ్లు తీసుకురావడం తగదని అన్నారు. సర్వే నిర్వహిస్తున్న అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు, పోలీసు యంత్రాంగం ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని కోరారు. స్థానిక మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు జిల్లా, మండల కాంగ్రెస్ నాయకత్వం ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ పేరును ఉపయోగించుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్న వారిని కాపాడకుండా చర్యలకు సహకరించాలని సూచించారు. పేదల భూముల విషయంలో రాజకీయ పలుకుబడికి తావుండకూడదు. పేదల నుంచి డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు తేలిన వారిపై చర్యలు తీసుకోవాలి. వికలాంగుడికి న్యాయం చేసి డబ్బులు తిరిగి ఇప్పించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు సీపీఐ(ఎం) , వీరనారి మహిళ సంఘం, ఇతర ప్రజా సంఘాలు పోర్నాట కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో కూచిపూడి నరేష్ సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు, గుగ్గులోతు కుమార్ సిపిఐ (ఎం)మండల కమిటీ సభ్యుడు, బద్రు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, వీరనారీ మణుల ఆసియా సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, ఐదో వార్డు సభ్యుడు నవీన్, ఆరో వార్డు సభ్యుడు సురేందర్, పువ్వాడ నగర్ సిపిఎం శాఖ సెక్రెటరీ పాల్గొన్నారు.

# క్షిదిరమైన కాళ్లను రక్షించి ప్రాణాలు కపాడిన వైద్యబృందం

**యశోదా హాస్పిటల్స్**

**సోమాజిగూడలో క్లిష్టమైన పాలీట్రామా**

**చికిత్సలో రోబోటిక్ ఖచ్చితత్వం**

**మరియు అధునాతన లింబ్ సాల్వేజ్ సేవలు అందుబటులో**

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్16(ప్రభాత వార్త )**

రోడ్డు ప్రమాదాలు భారతదేశంలో తీవ్రమైన గాయాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా కొనసాగుతున్నాయి. ఇవి తరచుగా"పాలీట్రామా" అనే పరిస్థితికి దారితీస్తాయి !! అంటే ఒకే సమయంలో రోగికి అనేక ప్రాణాపాయ గాయాలు కలగడం. వీటిలో తీవ్రమైన ఓపెన్ ఫ్రాక్చర్లు మరియు నలిగిపోయిన అవయవాలు అత్యంత సవాలు కలిగించేవి, తరచుగా అవయవాన్ని తొలగించే పరిస్థితికి దారి తీస్తాయి.ట్రామా కేర్‌ను పునర్నిర్వచించేందుకు యశోదా హాస్పిటల్స్, సోమాజిగూడ తమ అధునాతన లింబ్ సాల్వేజ్ మరియు రీకన్‌స్ట్రక్షన్ కార్యక్రమాన్ని ప్రదర్శించింది. ఈ ప్రోగ్రామ్




అధిక ఖచ్చితత్వం గల రోబోటిక్ టెక్నాలజీని క్లిష్టమైన పునర్నిర్మాణ పద్ధతులతో సమన్వయం చేసి, గతంలో"రక్షి ంచలేనివి"గా భావించిన అవయవాలను కూడా కాపాడుతుంది. సరిహద్దులను దాటుతూ: రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ !! ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీట్రామా చికిత్సతో పాటు, యశోదా హాస్పిటల్స్ ఎలక్టివ్ ఆర్థోపెడిక్ ప్రక్రియల్లో కొత్త ప్రమాణాలను స్థాపిస్తోంది. డాక్టర్ కిరణ్ కె రెడ్డి బాదం నాయకత్వంలో, ఈ ఆసుపత్రి రోబోటిక్ సహాయంతో జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో ముందంజలో ఉంది. ఈ సాంకేతికత మోకాలి మరియు నడుం శస్త్రచికిత్సల్లో సూక్ష ్మ స్థాయి ఖచ్చితత్వాన్ని అందించి, ఇంప్లాంట్ సరైన అమరిక, తక్కువ ఎముక నష్టం, మరియు శస్త్రచికిత్స అనంతరం నొప్పి గణనీయంగా తగ్గడానికి సహాయపడుతుంది. అదనంగా, ఈ ఆసుపత్రి అధునాతన ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీలో కూడా ముందంజలో ఉంది. ఈ "కీహోల్" విధానం ద్వారా చిన్న చీలికలతోనే డిస్క్ హెర్నియేషన్ మరియు స్పైనల్ స్టెనోసిస్ చికిత్స చేయవచ్చు. ఇది వెన్నెముక స్థిరత్వాన్ని కాపాడుతూ, రోగులు కొన్ని గంటల్లోనే నడవడానికి సహాయపడుతుంది. ఈ మినిమల్లీ ఇన్వేసివ్ విధానం వృద్ధులు లేదా ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న రోగులకు కూడా సురక్షి తంగా చికిత్స పొందే అవకాశాన్ని ఇస్తుంది. ఈ అభివృద్ధులపై మాట్లాడుతూ, యశోదా హాస్పిటల్స్, సోమాజిగూడలో సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కిరణ్ కె రెడ్డి బాదం తెలిపారు:"ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స రంగం ఖచ్చితమైన సాంకేతికతతో విప్లవాత్మక మార్పులను చూసింది. రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న అవయవం, జాయింట్ సమస్యలు, లేదా తీవ్రమైన వెన్నెముక సమస్యలు ఏవైనా కావొచ్చు !! మా దృష్టి 'అల్ట్రామినిమల్లీ ఇన్వేసివ్' చికిత్సపైనే ఉంటుంది. రోబోటిక్ మరియు ఎండోస్కోపిక్ పద్ధతులు మాకు అత్యంత ఖచ్చితత్వాన్ని ఇస్తాయి, ఇది రోగులకు వేగవంతమైన కోలుకోవడం మరియు మెరుగైన దీర్ఘకాలిక ఫలితాలను అందిస్తుంది. శస్త్రచికిత్స వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తూ చలనాన్ని పునరుద్ధరించడం మా లక్ష ్యం."

# ధాన్యలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనం

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 16)**

దుమ్ముగూడెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో దసరా మహోత్సవాలు సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవాలయంలో శుక్రవారం అమ్మవారు ధాన్యలక్ష్మి ్మ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి వాసు ఆలయ అర్చకులు కిరణ్ కుమార్ ఆచార్యులు భార్గవాచార్యులు నరసింహాచార్యులు సాయి వెంకటాచార్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# టేకు చెట్ల నరికివేతపై కలెక్టర్ సీరియస్

**కల్లూరు మండలంలో మరో ఘటన..**

**అధికారుల తీరుపై చర్చ..?**

**కల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**మండల పరిధిలోని ముచ్చవరం గ్రామంలో టేకు చెట్ల నరికివేత ఘటన కలకలం రేపుతోంది. గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న హెల్త్ సెంటర్ వద్ద రెండు టేకు చెట్లను నరికివేసినట్లు సమాచారం. ఈ ఘటనలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్రపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే కల్లూరు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలోని టేకు చెట్ల నరికివేత ఘటనపై అటవీశాఖ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన నేపథ్యంలో, తాజాగా ముచ్చవరంలో మరో ఘటన చోటుచేసుకోవడం స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. ఒక ఘటనపై విచారణ కొనసాగుతుండగానే మరోచోట టేకు చెట్ల నరికివేత జరగడంపై మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి, చెట్ల నరికివేతకు అనుమతులు ఉన్నాయా? నిబంధనల ప్రకారమే చెట్లను తొలగించారా? అనే అంశాలపై విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఊరు వాడ బతుకమ్మ ఉత్సవాలు

**కల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలను ప్రజలు మహిళలు ఘనంగా జరుపుకుంటున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో ఈనెల 10వ తేదీ నుంచి ఊరువాడ పల్లె పలు గ్రామాలు బతుకమ్మలను పలు రకాల పువ్వులతో పేర్చి పలు పాటలతో నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. అమ్మవారు విగ్రహాలను ప్రదర్శించి అమ్మవారికి పూజలు చేస్తున్నారు. అన్ని శాఖల వారు కార్యాలయ ఆవరణలలో బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఆటపాటలతో, కోలాట నృత్యాలతో నిర్వహిస్తూ ఆధ్యాత్మికత చాటుకుంటుంది. దీంతోపాటు గ్రామాలలో అమ్మవారు విగ్రహాన్ని ప్రతిష్టించడం గ్రామీణ ప్రాంతాలలో కతోలిక క్రైస్తవులు మరియ తల్లి స్వరూపంతో ఊరేగింపులు కుటుంబ ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. దీంతో పువ్వులకు గిరాకీ పెరిగింది ఇదే అదునుగా పువ్వుల వ్యాపారులు అదనపు బాదుడు బాదుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో పుల్లయ్య బంజర, పడమర లోకారం, తూర్పు లోకారం, కప్పల బంధం, రాళ్ల బంజర గ్రామాలలో కార్యక్రమం నిర్వహించారు.



# కౌన్సిలర్ కిన్నెర కృష్ణ కుమారుడు రాఘవ మృతి

**కన్నీరు మిగిల్చిన తనయుడి మరణం**
**తండ్రికి ఇష్టమైన బట్టలు కొనిచ్చి..**
**క్షణాల్లోనే కానరాని లోకాలకు**
**నివాళులర్పించిన పలు రాజకీయ పార్టీ నాయకులు**

.వైరా టౌన్ అక్టోబర్ 16 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు గండగలపాడుకు చెందిన సీపీఐ(ఎం) కౌన్సిలర్ కిన్నెర కృష్ణ కుమారుడు కిన్నెర రాఘవ (19)



శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న రాఘవ రెండు రోజుల క్రితమే స్వగ్రామమైన గండగలపాడుకు వచ్చాడు. శుక్రవారం ఉదయం తన తండ్రికి ఇష్టమైన బట్టలు కొనిచ్చి ఇంట్లోకి వెళ్లిన కొద్దిసేపటికే ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే వైరాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు సీపీఆర్ చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని, అప్పటికే రాఘవ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు తెలిపారు.



కళ్లముందే తిరుగుతూ కబుర్లు చెప్పిన కొడుకు ఇక లేడనే నిజాన్ని ఆ తల్లిదండ్రులు తట్టుకోలేకపోతున్నారు. కుమారుడి మరణవార్తతో తండ్రి కిన్నెర కృష్ణ, తల్లి విజయల రోదనలు మిన్నంటాయి. ఉన్నత చదువులు చదువుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటాడని ఆశించిన కుమారుడు 19 ఏళ్లకే తనువు చాలించడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. బిడ్డతో కలిసి చూడాలనుకున్న భవిష్యత్తు కలలన్నీ ఒక్కసారిగా చెదిరిపోవడంతో ఆ తల్లిదండ్రుల ఆవేదన పలువురిని కలచివేసింది. ఈ విషాద ఘటనతో గండగలపాడులో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, బొంతు రాంబాబు, వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్ కృష్ణ నివాసానికి చేరుకుని కిన్నెర రాఘవ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సబ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితోపాటు జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు, బిఆర్ఎస్ జిల్లా



నాయకులు కట్టా కృష్ణార్జునరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, ముళ్ళపాటి సీతారాములు, టిడిపి వైరా డివిజన్ నాయకులు చెరుకురి చలపతిరావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కౌన్సిలర్లు చింతనిప్పు సులోచన, కట్టా స్వరూపరాణి, ఫనితి సైదులు మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, టిడిపి మండల నాయకులు కిలారు సురేందర్, బొల్లెపల్లి శ్రీనివాసరావు, మందడపు మధుసూదన్ రావు, సిపిఐ(ఎం) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, వైరా పట్టణ నాయకులు చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, మల్లెంపాటి రామారావు, కొంగర సుధాకర్, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి భత్తిరన్న, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, బొంతు సమత, సంక్రాంతి నరసయ్య, కామినేని రవి, గమ్మా నరసింహారావు, ఇమ్మడి సుధీర్, అనుమోలు రామారావు, షేక్ నాగల్ పాషా, సంక్రాంతి పురుషోత్తం, కంసాని మల్లికాంబ, మాడపాటి మల్లికార్జునరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు.

# శరన్నవ రాత్రి వేడుకలలో ఆధ్యాత్మిక శోభ..

**చిన్నారులకు అక్షరాభ్యాసం వైభవం**
**పలు ఆలయాలలో సరస్వతి దేవి పూజలతో విద్యారంభం..**
**చిన్నారులకు పలకలు,బలపాల పంపిణీ**

ఏన్కూరు,అక్టోబర్ 16, ప్రభాతవార్త :

శ్రీ విజయ దుర్గా మాత అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా..మండలంలోని పలు ఆలయాల ప్రాంగణాల్లో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.అక్టోబర్ 11వ తేదీ నుంచి జరుగుతున్న అమ్మ వారి అలంకరణ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు సరస్వతీ దేవి పూజల అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చే యించి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణం..డాక్టర్ నరసయ్య ఆసుపత్రి ఎదురుగా ఉన్న ప్రాంగణం..చెరువు బజార్‌లోని దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయ ప్రాం గణంతో పాటు తిమ్మారావుపేట..తూతక్కలింగన్నపేట గ్రామాల్లోని శ్రీ కోదండ రామాలయాల ప్రాంగణాల్లో ఈ కార్య క్రమాలను నిర్వహించారు.వేద పండితులు బ్రహ్మశ్రీ విరాట్



అయ్యా..బ్రహ్మశ్రీ బాణాల లక్ష్మణాచార్యులు..అర్చక బృందం ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తల్లుల సమక్షంలో చిన్నారులకు సర స్వతీ దేవిని స్మరిస్తూ అక్షరాభ్యాసం చేయించారు.పలకలపై ఓం నమః వంటి పవిత్ర అక్షరాలను దిద్దిస్తూ విద్యారం భం చేయించారు.అనంతరం చిన్నారులకు తీర్థప్రసాదాలు అందజేశారు.చిన్నారులకు పలకలు..బలపాల పంపిణీ : ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగిన ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో చిన్నారులు..వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.అక్షరాభ్యాసం చేసిన చిన్నారులకు పలువురు పలకలు..బలపాలు అందజేసి ప్రోత్సహించారు.ఆయా ఆలయాల ఉత్సవ కమిటీ సభ్యులు కార్యక్రమాలను సమన్వయం చేసి చిన్నారులకు అవసరమైన సహకారం అందించారు.భక్తిశ్రద్ధలతో..పండుగ వాతావరణంలో అక్షరాభ్యాస కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.అదే విధంగా మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.జ్ఞానా నికి ప్రతీక సరస్వతీ దేవి :విద్య జ్ఞానం..వాక్చాతుర్యానికి అధిదేవతగా సరస్వతీ దేవిని పూజిస్తారని వేద పండితు లు వివరించారు.శరన్నవరాత్రుల్లో సర స్వతీదేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకోవడం విశేషమని తెలిపారు.శ్వేత పద్మంపై ఆసీనురాలై..వీణ..అక్ష ర మాల తదితరాలను ధరించి అభయముద్రతో దర్శనమిచ్చే సరస్వతీ దేవి భ క్తుల అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని ప్రసాదిస్తుందని పేర్కొన్నారు.సరస్వతీ దేవిని భక్తితో ఆరాధించడం ద్వారా విద్యార్థులకు మంచి బుద్ధి జ్ఞానం..విద్యాభివృద్ధి కలుగుతాయని విశ్వాసం ఉందన్నారు.శారదా మాతకుప్రీ తిపాత్రమైన మూలా నక్షత్రం సంద ర్భంగా అమ్మవారిని సరస్వతీ దేవిగా కొలవడం విశిష్టమైనదని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఆయా ఆలయాల ఉ త్సవ కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు,గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గోవుల అక్రమ తరలింపు వాహనాన్ని అడ్డుకొని..
## గోశాలకు తరలించిన స్థానిక యువకులు

కారేపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త

రైతుల ముసుగులో.. కొంతమంది వ్యక్తులు గోవులను వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా.. స్థానిక యువకులు వాహనాన్ని వెంబడించి అడ్డుకున్న ఘటన కారేపల్లి ఇల్లందు ప్రధాన రహదారిలోని సోలార్ ప్లాంట్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఖమ్మం ప్రాంతం నుంచి డీసీఎం వాహనంలో సుమారు 15 గోవులను, ఇల్లందు, మహబూబాబాద్ వైపు కొంతమంది వ్యక్తులు తరలిస్తుండగా. . గమనించిన కారేపల్లి యువకులు వాహనాన్ని వెంబడించి, సోలార్ ప్లాంట్ వద్ద అటకాయించారు. ఇల్లందు గో సంరక్షణ సమితి సభ్యులు, కారేపల్లి విశ్వహిందూ పరిషత్తు సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని. . గోవులను తరలిస్తున్న వ్యక్తులను నిడదీశారు. తాము రైతులమని చెప్పుతూ వంతనాలు లేని సమాధానాలతో పాటు, వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో. . గోవులను వాహనంతో పాటు ఖమ్మంలోని గొల్లగూడెం గోశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో జంగా వెంకటేశ్వర్లు, వైభవ్ మనియార్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పత్తి సాగు విధానం పై రైతులకు అవగాహన





కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం మద్దులపల్లి రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శుక్రవారం శిక్షణను ఇచ్చా రు.సహజ వ్యవసాయం, కషాయాల తయారీ,విని యోగం,అధిక సాంద్రత పత్తి సాగు విదానం పై అవగాహ న కల్పించారు.అదే విధంగా భూసార పరిరక్షణ, నిర్వహ ణ,ఎల్‌నినో పరిస్థితుల్లో రబీ పంటల సాగు పై అవగాహ న కల్పించి చైతన్య పరచా రు.నీరు ఎక్కువగా అవస రం ఉండే పంటలు వరి, మొక్కజొన్న పంటలను వేయకూడదని,ఆరుతడి పంటలైన అపరాలు,నూనె గింజ పంటలు ,సజ్జలు, జొన్నలు వేసుకోవాలని కోరారు.ఈ రైతు శిక్షణ కార్యక్రమంలో మద్దులపల్లి సర్పంచ్ పి.నాగమణి, ఎఫ్ టి సి ఏవో లు ఇంటూరి భాస్కర్, శరత్ బాబు, కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవే త్త పావని, స్థానిక ఏవో బి. తారా దేవి, బి టి యం ఆనంద రావు,నేచురల్ ఫార్మింగ్ ఏ ఈ ఓ లు బి. ఆర్.సి దాసరి అరుణ,నా చురల్ ఫార్మింగ్ వాలంటరీ జస్వంత్,రైతులు సామ మోహన్ రెడ్డి,గట్టికొప్పుల నారాయణరెడ్డి,అంబటి శ్రీనివాస్ రెడ్డి,బోయినపల్లి అశోక్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,కాట్రాల రాంబాబు,మ న్నెని వెంకటేశ్వర్లు,కర్లపాటి రాజు తదితరులు పాల్గొన్నా రు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి..: సీఎండి వరుణ్ రెడ్డి



కొణిజర్ల అక్టోబర్ 15 ప్రభాత వార్త:

విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని తెలంగాణ నార్తరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్పీడీసీఎల్ ) సీఎండి కర్ణాటి వరుణ్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. మండల పరిధిలోని పెద్దగోపతిలో 220/33/32 విద్యుత్ సబ్ స్టేషన్ ను శుక్రవారం ఆయన సందర్శించారు. సబ్ స్టేషన్ లో సిబ్బంది పనితీరు ,విద్యుత్ సరఫరాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న డిమాండ్ కనుగుణంగా అంతరాయం లేకుండా నిరంతరాయంగా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా చేస్తున్నట్లు తెలిపారు. సరఫరాను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎల్ నీనో ప్రభావంతో వ్యవసాయానికి పెరుగుతున్న డిమాండ్ ఆనుగుణంగా సాంకేతిక లోపాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సమస్యను గుర్తించిన వెంటనే పరిష్కరించి వినియోగదారులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫానందించాలన్నారు. ఖమ్మం ఎస్ఈ శ్రీనివాస్ చారి డిఈఈ, ఏఈఈలు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి

కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :

రైతులు యాసంగి సీజన్‌లో వరి,మొక్కజొన్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికా రి బి.తారా దేవి కోరారు. కామేపల్లి మండలం మద్దులపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో శుక్రవారం ఆరుతడి పంటల సాగుపై నిర్వహించి న అవగాహన కార్యక్రమం లో ఏవో తారా దేవి రైతుల కు పలు సూచనలు చేశారు. ప్రత్యామ్నాయ పంటలు పెసర, మినుములు,ఇతర అనుకూల పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. తక్కువ నీటి వినియోగంతో పంటల సాగు,పంటల మా ర్పిడి ద్వారా నేల సారవంత త పెంపు ఉంటుందన్నారు. సాగు ఖర్చులు తగ్గించుకోవ డం,వ్యవసాయంలో స్థిర మైన ఆదాయం పొందవ చ్చును అన్నారు.వ్యవసా య శాఖ అధికారుల సూచ నలు పాటిస్తూ,యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల సా గుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు సామ మోహన్ రెడ్డి,గట్టికొప్పుల నారాయణ రెడ్డి,అంబటి శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి అశోక్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,కాట్రాల రాంబాబు,మన్నెని వెంకటే శ్వర్లు,కర్లపాటి రాజు, ఏ ఈ ఓ లు శ్రీకాంత్,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం స్టేడియంలో ఘనంగా సింగరేణి బతుకమ్మ

## ఫ్యామిలీ డే వేడుకలు ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రదానం

**కొత్తగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకాశం స్టేడియంలో బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం (పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ కే. అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాలతి సూర్యనారాయణ, ఎం. పద్మ తిరుమలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ అని, ప్రకృతిలో లభించే పూలను పూజించడం దీని ప్రత్యేకత అని పేర్కొన్నారు. అనంతరం మహిళలు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. వేడుకల్లో భాగంగా ఉత్తమ బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 40 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సింగరేణిలోని 14 సేవా కేంద్రాల్లో ఎంపికైన ఉత్తమ బతుకమ్మలకు కూడా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సేవా సభ్యులు, ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

















# సింగరేణి ప్రగతి వనంలో ఘనంగా బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలు

## కుటుంబ సభ్యులతో కలిసి సంబరాల్లో పాల్గొన్న జీఎం వెంకటరమణ దంపతులు

**రుద్రంపూర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం రుద్రంపూర్‌లోని ప్రగతి వనంలో బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సందడి చేశారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఉద్యోగులు విధి నిర్వహణలో బిజీగా గడిపే సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపేందుకు ఫ్యామిలీ డే వేడుకలు దోహదపడనున్నాయి. బతుకమ్మలను అందంగా పేర్చి తీసుకొచ్చిన మహిళలకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సేవా సభ్యుల ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు కూడా నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆసక్తి గలవారు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లు వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఓడీజీఎం గోవిందరావు, పర్సనల్ మేనేజర్ తిరుపతి, ఐఎన్‌టీయూసీ నాయకుడు ఎం.డి. రజాక్, ఏఐటీయూసీ నాయకుడు జక్కుల గట్టయ్యతో పాటు సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సేవా సభ్యులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# నూతనకల్‌లో ఘనంగా మణికంఠ పుణ్యక్షేత్రం ప్రతిష్ట

**తల్లాడ అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో శుక్రవారం నేత్రానంద శ్రీగిరి మణికంఠ పుణ్యక్షేత్ర ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ జరిగింది 365 మహాలింగాలు స్వామియే శరణం అంటూ శరణు ఘోషతో భక్తులు నినాదాలు చేశారు అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో చుట్టుపక్కల మండలాల నుండి తరలివచ్చారు .ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమై దయానంద్ ను తెలంగాణ తొలి స్పీకర్ మధుసూధనాచారిని నిర్వాహకులు సన్మానించి పూజలు చేశారు అయ్యప్ప భక్తుల ఆటపాటలతో నూతనకల్ గ్రామానికి సమీపంలో రహదారులు కిటకిటలాడాయి ఈ కార్యక్రమంలో గొడుగునూరు లక్ష్మిరెడ్డి దుండేటి వీరారెడ్డి గోవింద శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్ జక్కంపూడి కిషోర్ అడపా అనిల్ భూక్య కాళోజినూతనకల్ మాజీ సర్పంచులు తూము శ్రీనివాసరావు లక్ష్మణరావు తహసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి గోగుల వెంకటేశ్వరరావు, జి పి ఓ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు





# జోగ్గూడెం లో మహా అన్నదానం

**కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో కనకదుర్గమ్మ తల్లి వద్ద శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యం లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్,ఉప సర్పంచ్ జరపల అనిత గణేష్ నాయక్,వార్డు సభ్యులు జరపల అనూష, ధరావత్ బాలకృష్ణ,జరపల చరణ్ రాజ్,జరపల సరిత, బట్టు మురళి,బట్టు చందర్, వి.జ్యోతి,మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్,హట్కర్ శంకర్, జరపలా ఫుల్ సింగ్ నాయక్,జరపల మోతి, ధరావత్ సుక్య, వినాయకు డు,అజ్మీర భీముడు, ఇస్లావత్ సామ్య,భూక్య పద్మ, జర్పల హేమ్లు, జర్పల తిలక్,బాలు,లకావత్ రాజేష్,రవీందర్, కళ్యాణ్, కుమార్ నాయక్,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో శీలం వెంకన్న మృతి

## నివాళులర్పించిన సర్పంచ్ నాగమణిబాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్

**కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో గుండెపోటుతో శీలం వెంకన్న (60) శుక్రవారం మృతి చెందారు.వెంకన్న మృతదేహానికి సర్పంచ్ పడిగ నాగమణి నివాళు లర్పించారు.వెంకన్న మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.రూ. 5000 ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బి ర్ ఎస్ పార్టీ మండల నాయకులు సామ మోహన్ రెడ్డి,కాట్రాల రాంబాబు, నాయకులు మొర్రి మేకల నాగయ్య,రెడ్డబోయిన రమే ష్,రుద్ర,పూర్ణ చంద్రరావు, సామ నర్సి రెడ్డి,సామ రవీం దర్ రెడ్డి,కాట్రాల కోటయ్య, వేద పాలాచారి,వరికొల్లు ముత్తయ్య,గడ్డం కోటయ్య, ఉప సర్పంచ్ గడ్డం వెంకటే శ్వర్లు తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ సంబరాలలో ముచ్చర్ల సర్పంచ్ లూసీ



**కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో శుక్రవారం రాత్రి కోలాహ లంగా పండుగ వాతావరణం లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ పాడారు. బతుకమ్మ పాటలకు ఆడి పాడి సందడి చేశారు. సీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద దుర్గమ్మ తల్లి సన్నిధానంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లాడ పంచాయతీలో బతుకమ్మ సందడి

## మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన సర్పంచ్ ఎంపీడీవో తహసిల్దార్ డి ఎల్ పి ఓ

**తల్లాడ అక్టోబర్ 16 ప్రభాతవార్త**



మేజర్ పంచాయతీ పాలకవర్గం విజయం సాధించి ఏడాది కూడా పూర్తిగా క ముందు వచ్చిన దసరా పండుగను పాలకవర్గం పంచాయతీ సిబ్బంది హుషారుగా సిబ్బందితో కలిసి బతుకమ్మాడారు సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి సిబ్బంది ఉదయం నుండి హుషారుగా కనిపించారు సాయంత్రం బతుకమ్మ ఆడిన ప్రదేశానికి డి ఎల్ పి ఓ కె విజయలక్ష్మి తాసిల్దార్ టి కరుణాకర్ రెడ్డి ఎంపీడీవో శ్రీధర్ రాజు శ్రీహరి కృష్ణ సూపర్డెంట్ వాణిశ్రీ హాజరై ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు ప్రధానంగా సర్పంచ్ మాత్రం మహిళలకు దీటుగా బతుకమ్మ ఆడి చూపరులను ఆకట్టుకున్నాడు